నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
8 ఏప్రిల్ 2026

## ఉద్యమకారుల ఫోరం మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా శోభారెడ్డి



**జవహర్ నగర్, ఏప్రిల్ 7(నినాదం):** ఉద్యమకారుల ఫోరం మేడ్చల్ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా శోభారెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్సమక్షంలో మంగళ వారం శోభారెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా శోభారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ఉద్యమకారులుకనిపిస్తాలేరా? తెలంగాణ కోసం పస్తులుండి కొట్లాడిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఉద్యమకారులకు దక్కాల్సిన హక్కుల కోసం ఎంతవరకైనా కొట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు మృతి



**కొల్చారం ఏప్రిల్ 7 (నినాదం )**

సీనియర్ బి ఆర్ ఎస్ నాయకుడు మంగళవారం నాడు అనారోగ్యంతో మృతి. మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ముత్యం ప్రవీణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం నాడు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం.

# పెబ్బేరు ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం

### కల సాకారం వైపు స్లాబ్ పనులకు శ్రీకారం

### పెబ్బేరు ప్రెస్ క్లబ్ కు సొంత భవనం కల సాకారం వైపు స్లాబ్ పనులకు శ్రీకారం





**పెబ్బేరు, ఏప్రిల్ 07 మంగళవారం (నినాదం):** పెబ్బేరు పట్టణంలోని ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. మంగళవారం నూతన భవనం నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులను ఘనంగా ప్రారంభించారు. దీంతో నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన పెబ్బేరు ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం అవసరం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అంశంగా నిలిచింది. గతంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి కేటాయించిన భవనంలో దాదాపు 25 సంవత్సరాలుగా కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ, అది శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త భవనం నిర్మాణం అత్యవసరంగా మారింది. ఈ సమస్యను ప్రెస్ క్లబ్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా స్లాబ్ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం నిర్మాణం జరగడం పాత్రికేయుల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. భవనం పూర్తయిన అనంతరం ఇది కేవలం కార్యాలయంగా మాత్రమే కాకుండా, సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పాత్రికేయుల అభివృద్ధికి వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు, తాటికొండ కృష్ణ, శివ సాయి, మన్యం, కాంగ్రెస్ నాయకులు షకీల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, కాంట్రాక్టర్ మోతే రాములు తదితరులు, పట్టణానికి చెందిన పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే ధ్యేయం

**కమలాపూర్ ఏప్రిల్ 7 (నినాదం)**



హుజురాబాద్ నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, గూడూరు, నేరెళ్ల, అంబాల, మదన్నపేట, కానిపర్తి, కమలాపూర్ శనిగరం ,వంగపల్లి, గోపాలపూర్, గ్రామాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకురాగ ఆయన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి ఆయా గ్రామాల రైతులకు సాగునీరు అందేలా కృషి చేశారు. ఈ సందర్భంగా సాగు నీరు అందించేందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజక ఇంచార్జి వొడితల ప్రణవ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు అయా గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 7(నినాదం ):** ధాన్యం కొనుగోలు ప్రారభించిన రైస్ మిల్లర్స్ సోమవారం సాయంత్రం రైతులకు, రైస్ మిల్లర్స్ మధ్య జరిగిన వాగ్వాదం, ఘర్షణ వలన ధాన్యం కొనుగోలు నిలిపివేసి నిరసన చేపట్టిన రైస్ మిల్లర్స్ తో మంగళవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేష్, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు లు ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే రైతులకు మద్దతు ధర ఇవ్వడంతో పాటురైతులతో మిల్లర్స్ కూడ సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. వెంటనే స్పందించిన మిల్లర్స్ ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరీ, గుడిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 7 (నినాదం)**

2025-26 యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ తమ చాంబర్‌లో ధాన్య సేకరణ, గన్నీ సంచుల పై మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు పండించిన ధాన్యాన్ని సమయానికి కొనుగోలు చేయాలన్నారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలను ఈ నెల మూడవ వారంలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గన్నీ సంచులు రైస్ మిల్లుల్లో ఉన్న వాటిని విడతల వారీగా అన్ని కొనుగోలు కేంద్రాలకు అందజేయాలని మిల్లర్లకు సూచించారు.వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని,గతంలో ఎదురైన ఇబ్బందులు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మిల్లర్లు, అధికారులు సమన్వయం చేసుకుని ధాన్యం కొనుగోలను సజావుగా కొనసాగించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫాల జిల్లా మేనేజర్ విమల,పౌర సరఫరాల అధికారి స్వామికుమార్, మిల్లర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## రైస్ మిల్లర్లు గడువులోపు ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం అందించాలి

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 7 (నినాదం):** రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోపు సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి సమర్పించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను ఆదేశించారు. మంగళవారం వీసీ హాల్ లో అదనపు కలెక్టర్ డిఎం సిఎస్‌సి, రైస్ మిల్లర్లందరితో, డిటి సిఎస్‌సితో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2025-26 కోసం సిఎంఆర్ డెలివరీలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రబీ 2025-26 కోసం వరిని కేటాయించడానికి బ్యాంక్ గ్యారెంటీలు, ఒప్పందాలను సమర్పించాలని అలాగే మిగిలిపోయిన గోనె సంచులను వెంటనే తిరిగి ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై సైదులు, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 108 పని తీరు పరిశీలన

**పాలేరు ఏప్రిల్ 07( నినాదం)**



నేలకొండపల్లి స్థానిక ప్రభుత్వ హస్పిటల్ వద్ద నున్న 108 వాహనం అంబులెన్స్ ను మంగళవారం జీవీకే ఈఎంఆర్ ఐ గ్రీన్ హెల్త్ (జీవీకే ఈయంఆర్ఐ) పనితీరును ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీర్దున్ పరిశీలించారు.అంబులెన్స్ లో ఉన్న వాస్తవమైన పరికరాల పని తీరు, మందుల సంఖ్య, గడువు తేది, వాటి నిర్వహణ రికార్డుల గురించి తనిఖీ చేశారు. 108 సర్వీస్ల గురించి సమగ్ర వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ కేంద్ర కార్యాలయం ఆడిటర్ ఫకీర్ దాసు, జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, నేలకొండపల్లి టెక్నిషియన్ ఈయంటీ పుష్ప, పైలెట్ పాలడుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం

### బౌరంపేట మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నినాదం)**



వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని రాపోలు, కడలపూర్ గ్రామాల్లో ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ కోసం సుమారు 1200 ఎకరాల రైతుల భూములను సేకరించే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములను కోల్పోతున్న రైతులకు మద్దతుగా మాజీ మంత్రి హరీష్ రావు రైతులకు సంఘీభావం తెలపడానికి బయలుదేరి వెళ్లారు. రైతులకు మద్దతుగా వెళ్తున్న హరీష్ రావు ను మార్గమధ్యంలో అప్పా జంక్షన్ వద్ద టిప్పర్లు అడ్డు పెట్టి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి నిదర్శనమని బౌరంపేట మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రైతుల సమస్యలను వినకుండా, రైతుల తరఫున నిలబడే నాయకులను అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని దీనిని బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా కండిస్తుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి రైతుల తరపున నిలబడే నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. రైతుల భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ వ్యతిరేకిస్తుంది. ఆ రైతులకు బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన వివరించారు.



## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తండా ప్రజలందరిపై ఉండాలి

### ఘనంగా ఎల్లమ్మ తల్లి రెండో వార్షికోత్సవం

**డోర్నకల్ /మరిపెడ ఏప్రిల్ 07(నినాదం)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండా గ్రామపంచాయతీ పరిధిలోని సర్వంచ్ తండా,మంచ్య తండా లో ఎల్లమ్మ తల్లి రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఎల్లమ్మ తల్లికి నీల బోనాలు సమర్పించి, తండాను సుభిక్షంగా చూడాలని మొక్కుకున్నారు.ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండి,ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, కోరిన కోరికలు తీర్చే తల్లిగా ఎల్లమ్మ ఆశీస్సులు తండా పై ఉండాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు, తండా పెద్దలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎపిడి బాలకృష్ణ

**మిర్యాలగూడ ఏప్రిల్ 7(నినాదం)**



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మిర్యాలగూడ క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ రుద్రారం లక్ష్మీపురం కొత్తగూడెం గ్రామాలలోని నర్సరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండలు బాగా పెరిగినందున నర్సరీలకు షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని 100శాతం జర్మినేషన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులను ఫీల్డ్ అసిస్టెంట్ లను గ్రామపంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో సమావేశపరిచి ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాలలో చేయుటకు కూలీలను చాటింపు ద్వారా తెలియజేసి ప్రతి గ్రామానికి వంద మంది కంటే ఎక్కువగా వచ్చే విధంగా పనులు చేయించాలని ఆదేశించారు. ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజరు నమోదు చేయుటకు ప్రతి 40 మందికి కూలీలకు ఒక మెట్ ను ఎంపిక చేయాలని, మేట్ గా ఉండే వ్యక్తికి కంపల్సరిగా ఒక పెద్ద ఫోన్ ఉపాధి హామీ కార్డు ఉండి గతంలో పనిచేసిన వారికి మాత్రమే నియమించాలని 50శాతం మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో ఎపిఓ లావుడి సూరానాయక్, టీఎ రాజేశ్వరి ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్లు ఉన్నారు.

## పోలీసు సేవలు-ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ మరింత చేరువలోకి న్యాయం

### ఆత్మకూరు సిఐ శివకుమార్

**అమరచింత, ఏప్రిల్ 7, (నినాదం)**



ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ ' విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆత్మకూరు సిఐ శివకుమార్ తెలిపారు .ఈ సందర్భంగా మంగళవారం ఈ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని ఆత్మకూరు, అమరచింత, మదనాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్‌సైట్ "ఆన్ సైట్ డూర్ స్టెప్ అమలు చేస్తోందని బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ / చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్‌స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ రద్దు చేస్తారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ ' ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని అన్నారు. ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని, వనపర్తి జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఆత్మకూరు సిఐ తెలిపారు.

# రైతుల పక్షాన నిలిచిన బీఆర్ఎస్

### మాజీ మంత్రుల అరెస్ట్‌పై మణికొండ నాయకుల ఆగ్రహం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (నినాదం):** భూములు కోల్పోతున్న రైతుల పక్షాన పోరాడుతున్న మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావులను పోలీసులు అప్పా జంక్షన్ వద్ద అరెస్ట్ శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు తీసుకుపోవడాన్ని మణికొండ బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పరిగి ప్రాంతంలో భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించి, వారికి అండగా నిలవాలని సంకల్పించిన ప్రజా నాయకులను అడ్డుకోవడం అప్రజాస్వామికమని బి ఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. "రైతుల క్షేమ సమాచారాలు తెలుసుకోవడం కూడా నేరమా?" అని వారు



ప్రశ్నించారు. శాంతియుత మార్గంలో వెళ్తున్న వారిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోసీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేందర్ నాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు,రూప రెడ్డి, సుమనళిని, షేక్ ఆరిఫ్,రేఖ వెంకట్,రవి సాగర్ పాల్గొన్నారు.



## 9 న సిద్దిపేటలో యుద్ధోన్మాద వ్యతిరేక ర్యాలీ

**సిద్దిపేట, ఏప్రిల్ 7(నినాదం):** ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9 న సిద్దిపేట లో అమెరికా యుద్దన్మాద వ్యతిరేక ర్యాలీ నిర్వహిస్తున్నట్టు వేదిక ప్రతినిధులు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం సాయంత్రం కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు..ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు టీపీఫ్ నాయకుడు,సత్తయ్య,ఎస్టి ఎఫ్ నాయకుడు పోచబోయిన శ్రీహరి యాదవ్, సిపిఎం నాయకుడు మంద పవన్,టీపీటీఫ్ నాయకుడు జి . తిరుపతి రెడ్డి,జర్నలిస్ట్ సంఘం నాయకుడు కె.రంగాచార్య, మరసం కార్యదర్శి సిద్దెంకి యాదగిరి,ఎస్ టీ ఎఫ్ నాయకుడు, మ్యాడ శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు తోట అశోక్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, చిల్ల నర్సింలు,ప్రజా సంఘాల నాయకులు సంతోష్, పిడిఎసు యూ నాయకుడు రాజేష్, డిజిటల్ మీడియా ప్రతినిధి అమర్నాథ్,డి బీ ఎఫ్ నాయకుడు భీమ్ శేఖర్, బీడీఎస్ ఎఫ్ నాయకుడు ఆనంద్ BLTU నాయకుడు మహేష్, తదితరులు పాల్గొని మాట్లాడుతూ. అమెరికా సామ్రాజ్యవాద యుద్దన్మాదం ఫలితంగా ప్రపంచ శాంతి కు ముప్పు వాటిల్లి సామాన్య ప్రజల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాదని అన్నారు.. ఈయుద్ధం వల్ల అన్నిదేశాలతో పాటు భారత దేశం లోసైతం సంక్షోభం లో పడిపోతున్నాదని అన్నారు.. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పోయి పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు సమస్యా త్మాకంగా మారిందని అన్నారు.యుద్ధం వల్ల మానవ హననం జరుగుతూ ప్రజల జీవించే హక్కు లేకుండా పోతున్నద ని పర్యావరణం విధ్వంసం అవుతున్నదని అన్నారు. అందులో భాగంగా సిద్దిపేట లో ఈనెల 9 న యుద్ధ వ్యతిరేక ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.సాయంత్రం 5 గంటలకు సిద్దిపేట హైస్కూల్ గ్రౌండ్ నుండి ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీ కి ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయవాదులు జర్నలిస్ట్ లు పాల్గొనాలని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులు పిలుపునిచ్చారు

## హిందూ సమ్మేళనానికి తరలిరావాలి

**సిద్దిపేట,ఏప్రిల్ 7 (నినాదం)**

అఖిల ఫంక్షన్ హాల్ లో హిందూ ఉత్సవ సమితి నర్మెట ఉప మండల శాఖ ఆధ్వర్యంలో జరిగే హిందూ సమ్మేళనానికి హిందు బంధువులందరూ కుటుంబ సమేతంగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. నర్మెట ఉప మండల శాఖ( నర్మెట, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, వెంకటాపూర్, అక్షాపూర్, మైసంపల్లి అప్పలాయ చెరువు) నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా దత్తక్షేత్రం రాంపూర్ వ్యవస్థాపకుడు శ్రీకుప్పా శ్రీపాద శర్మ, ప్రధానవక్త గా తెలంగాణ ప్రాంత సామాజిక సద్భావన సంయోజకుడు శ్రీ నల్లన్ చక్రవర్తుల రామకృష్ణ లు పాల్గొనడం జరుగుతుందని. కార్యక్రమంలో భాగంగా లింగాభిషేకం, శ్రీపాద శర్మ, ఆర్ఎస్ఎస్ పెద్దల ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం భోజన వసతి ఉంటుందని తెలిపారు హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాగలరని కోరారు.

## ప్రజలకు సేవలందించిన ఆర్.ఎమ్.పి వైద్యుడు దువ్వాసి సుదర్శన్ ఇకలేరు



**మల్హర్, ఏప్రిల్ 07 (నినాదం):** మండలంలోని మల్లారం రావుల పల్లి ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ విశ్వాసం పొందిన ఆర్.ఎమ్.పి వైద్యుడు దువ్వాసి సుదర్శన్ మంగళవారం అకస్మాత్తుగా కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.సుదర్శన్ గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండి, నిస్వార్థంగా వైద్య సేవలు అందించడంలో ముందుండేవారు. అత్యవసర పరిస్థితుల్లోనూ స్పందిస్తూ పలువురి ప్రాణాలను కాపాడిన సేవామూర్తిగా ఆయన గుర్తింపు పొందారు. ఆయన మరణంతో ఆ కుటుంబానికి మాత్రమే కాకుండా, గ్రామ ప్రజలకు తీరని లోటు ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి పార్థివ దేహాన్ని నివాసంలో చివరి చూపు కోసం ఉంచగా, పెద్ద సంఖ్యలో ప్రజలు, వైద్య మిత్రులు. నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ కన్నీటి వీడ్కోలు పలికారు.అనంతరం అంత్యక్రియలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సమాచారం. సుదర్శన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు పలువురు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నినాదం

బుధవారం
8 ఏప్రిల్
2026

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


# నిరుద్యోగులు వృత్తినైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**నర్సింగ్ సేవలు ప్రపంచానికి ఆదర్శం**
**నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి**






**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం):** నిరుద్యోగులు తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి కోర్సులను, వృత్తి నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పిలుపునిచ్చారు. మంగళవారం నిర్మల్ పట్టణంలో జరిగిన పలు సేవా, శిక్షణా కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**సేవా వృత్తిలో నర్సింగ్ అత్యుత్తమం:**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం'లో ఆయన ప్రసంగించారు. రోగులకు సేవలందించే నర్సింగ్ వృత్తి ప్రపంచంలోనే అత్యంత గౌరవప్రదమైనదని కొనియాడారు. నిర్మల్ నర్సింగ్ కళాశాల నుండి త్వరలోనే 120 మంది విద్యార్థులు వృత్తిలోకి అడుగుపెట్టబోతుండటం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**స్వయం ఉపాధితోనే ఆర్థిక బలోపేతం:**
అనంతరం రాంనగర్ పి.హెచ్.సిలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి నైపుణ్య శిక్షణ ముగింపు సభలో ఆయన పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేస్తూ.. స్వల్పకాలిక కోర్సులు నిరుద్యోగులను త్వరగా ఉపాధి లేదా వ్యాపార రంగంలో స్థిరపడేలా చేస్తాయని తెలిపారు. యువత ఉపాధి కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని, ఇలాంటి అవకాశాలను యువత వదులుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమాల్లో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేందర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ పవన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల, కౌన్సిలర్లు ఎస్.పి. రాజు, కొండాజీ రాఘవేంద్రచారి, ఫిరోజ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిడిఓ కార్యాలయం ఎదుట కనికి గ్రామస్థుల నిరసన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కనికి గ్రామస్థులు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనంలో ఉన్న నీలగిరి చెట్ల విక్రయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, గ్రామ పంచాయతీలో ఎలాంటి తీర్మానం చేయకుండా, గ్రామ ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా సుమారు రూ.3 లక్షల విలువ గల నీలగిరి చెట్లను విక్రయించారని తెలిపారు. ఈ వ్యవహారం పారదర్శకంగా జరగలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివరాం, భీమ్రావు, విలాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# డిసిఓ నరసయ్య కుటుంబానికి జిల్లా అధికారుల ఆర్థిక సహాయం



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 07 (నినాదం):** జిల్లాలో డిసిఓ గా పని చేస్తూ, రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. కలెక్టర్ ఛాంబర్ లో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా చెక్కులు, జిల్లా అధికారుల సంఘం తరుపున నగదు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చెక్కులను అందించినవారిలో సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టీఓ సరోజ, డిపిఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, మోహన్ సింగ్, శ్రీనివాస్, డిసిఎస్ఓ రాజేందర్, డిఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారుల ఉన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



**మంచిర్యాల, ఏప్రిల్ 7(నినాదం):** చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్ పేర్కొన్నారు. మంగళవారం నస్పూర్ లోని సృష్టి నవోదయ, సైనిక్ ఎంట్రెన్స్ కోచింగ్ సెంటర్ 13వ, ఇంగ్లీష్ మీడియం స్కూల్ 03వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. నవోదయ ప్రవేశ పరీక్షలో 5 మంది విద్యార్థులు ఎంపిక కా అభినందనీయం అన్నారు. ఎంపికైన విద్యార్థులతోపాటు తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ వహించి విజయం సాధించేలా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది నవోదయ, సైనిక్ పాఠశాల సీట్లు సాధించి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఇనిస్టిట్యూట్ నుండి 5 మంది విద్యార్థులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబాల రజిత, వైస్ ప్రిన్సిపల్ రమ, ట్రస్మ నాయకులు రాజేంద్రపాణి, ఉపేందర్ , రామకృష్ణ, టీచర్లు శిరీష, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనతో ఉమ్మడి ఆదిలాబాద్ కార్యకర్తల్లో నూతన జోష్

**మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, ఎంబడి రాజేశ్వర్**
**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**
**త్వరలోనే బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ**



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్7 (నినాదం):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం కావడం పట్ల రాజకీయ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా, ఈ నేపథ్యంలో మంగళవారం మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, పీసీసీ కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హామీలు ఇవ్వడమే కాకుండా, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపిస్తుందని రేవంత్ రెడ్డి తన పర్యటన ద్వారా మరోసారి నిరూపించారని వారు కొనియాడారు. జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపుతున్న ప్రత్యేక చొరవకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించి మరో కీలక ప్రకటన కూడా ఈ సందర్భంగా వెలువడింది. బాసర ట్రిపుల్ ఐటీ (=+ఖఖు) విద్యార్థుల చిరకాల కోరికైన ల్యాప్‌టాప్‌ల పంపిణీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. త్వరలోనే ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అర్హులైన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేయనున్నట్లు నేతలు వెల్లడించారు. విద్యా రంగంలో సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోందని, ఈ నిర్ణయం విద్యార్థులకు ఎంతో ఊరటనిస్తుందని వారు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపడం జరిగింది.

# ఎస్ఎస్‌సి రెమ్యూనరేషన్ చెల్లించాలని రెండో రోజు కొనసాగిన ఉపాధ్యాయుల నిరసన



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 07 (నినాదం):** గతేడాది పదోతరగతి మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికం డబ్బులు వెంటనే చెల్లించాలని రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఐక్య ఉపాధ్యాయ సంఘాల నేతలు నిరసన చేపట్టారు. నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ శివారులోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల మూల్యాంకన కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో టీటీజేఏసీ, యూఎస్పీసీ, జా క్టో ఉపాధ్యాయ జేఏసీలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పదోతరగతి మూల్యాంకనం, కులగణన విధులకు సంబంధించిన పారితోషికాలను తక్షణమే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ స్పాట్ రేట్లను రెండుసార్లు పెంచిన ప్రభుత్వం, ఏడేండ్లుగా పదోతరగతి మూల్యాంకన రేట్లను పెంచలేదని పేర్కొన్నారు. ఎస్ఎస్సీ స్పాట్ రేట్లను కనీసం 50 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేంద్రబాబు, రమణారావు, ఎస్టియుటిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్, లక్ష్మణ్, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు దాసరి శంకర్, టియుటిఎఫ్ అధ్యక్షులు తోడిశెట్టి రవికాంత్,టిపిటిఎఫ్ అధ్యక్షులు ఏ.విజయ్ కుమార్, డిటిఎఫ్ అధ్యక్షులు మహేంద్ర చారి, తపస్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, టిపిఆర్టియు నాయకులు రవిరాజ్, గంగాధర్, హరిహర నాథ్, టీఆర్టిఎఫ్ నాయకులు ప్రశాంత్, వ్యాయామ సంఘ నాయకులు రవీందర్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**
**ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్**



**సుల్తానాబాద్, ఏప్రిల్7 (నినాదం):** సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు సేవలు అభినందనీయమని ప్ర భుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు కొనియాడారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హిం చిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కంటి ఆరోగ్య సేవలు ప్రజలకు చేరవేయడంలో లైన్స్ క్లబ్ సేవలు ఎంతో ప్రశంస నీయమని అన్నారు. ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 250 కంటి పరీక్షలు నిర్వహించగా 25 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు, మాటేటి సంజీవ్ కుమార్, శ్రీనివాస్, ఎర్రబెల్లి సుధీర్ రావు, పూసాల సాంబమూర్తి, క్యాషియర్ తమ్మినేని స తీష్, జూలూరి అశోక్, గజబింకర్ జగన్ తోపాటు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# తోడేటి సంధ్యకు అంజనీ పుత్ర సంస్థకు ఎలాంటి సంబంధం లేదు

**వివాదాల్లోకి ఆంజనీపుత్ర సంస్థను వాడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం.**
**ఆంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి**

**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 07(నినాదం):** పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ కు చెందిన తోడేటి సంధ్యకు శాంతి నగర్ కు చెందిన దంపతులు ఒద్దం స్వరూపచిన్నయ్యకు సంబంధించిన వివాదంలో ఆంజనీ పుత్ర సంస్థకు ఎలాంటి సంబంధం లేదని,అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు గతంలో తమ సంస్థలో రూ. 8.65 లక్షలతో ప్లాటు కొనుగోలు చేయగా ప్లాటు తాలూకు రిజిస్ట్రేషన్ కూడా పూర్తి అయ్యి 2 సంవత్సరాలు పూర్తి అయ్యిందన్నారు.ఇటీవల బాధితుల వద్ద డబ్బు,బంగారం కాజేసిన ఘటనలో తోడేటి సంధ్య అనే మహిళ తమ సంస్థ పేరును వివాదాల్లో వాడటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.అంజనీ పుత్ర సంస్థ ప్లాటు విక్రయం,రిజిస్ట్రేషన్ విషయాల్లో ఖచ్చితంగా ఉంటుందన్నారు.అక్రమ వసూళ్లకు పాల్పడి అంజనీ పుత్ర సంస్థ పేరు వాడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.40 లక్షలు,7తులాల బంగారం మేర వృద్ధ దంపతులకు టోకరా వేసిన ఘటన లో సంధ్యపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అంజనీ పుత్ర సంస్థ 8 జిల్లాల వరకు విస్తరించి ఉందనీ ఎక్కడా తమ వినియోగదారులు, ప్రజలు ఇబ్బంది పడ్డ దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రజలు,సంస్థ వినియోగదారులు గమనించాలని కోరారు.ఇలాంటీ సంఘటన పురావృతం అయితే ఉపేక్షించేది లేదన్నారు.

# గంజాయి కేసులో నలుగురికి 12 యేండ్ల జైలు శిక్ష

**ఒక్కొక్కరికి రెండు లక్షల జరిమానా**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 07(నినాదం):** గంజాయి స్మగ్లింగ్ కేసులో నలుగురు నేరస్తులకు 12 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, ఒక్కొ క్కరికి 2 లక్షల జరిమానా జడ్జి సునీత విధించార ని ఏసీబీ గజ్జి కృష్ణ,సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్ర కుమార్ తెలిపారు.2019 ఫిబ్రవరి 9న సుల్తానా బాద్ ఊర చెరువు కట్ట వద్ద పోలీసులు నిర్వహిం చిన వాహన తనిఖీలలో భారీగా గంజాయి పట్టు బడింది. ఎస్ఐ పి. దేవేందర్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి తనిఖీలు చే పట్టగా, కరీంనగర్ వైపు నుంచి వచ్చిన ఏపీ 28 సీజ్ 8441 నంబర్ గల మారుతి సుజుకి ఎస్ ఎ క్స్4 కారును అనుమా నంతో ఆపారు. కారులో పోలీస్ బోర్డు పెట్టుకొని ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులను విచారించి, డిక్కీని తనిఖీ చేయగా 67 ప్యాకెట్లలో సుమారు 144 కిలోల గంజాయి లభ్య మైంది. వెంటనే తహసీల్దార్ సమక్షంలో పంచనా మా నిర్వహించి, నిందితులను అదుపులోకి తీ సుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించా రు.సీఐ జి.మహేందర్ రెడ్డి దర్యాప్తు పూర్తి చేసి కో ర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.పెద్దపల్లి జిల్లా కో ర్టులో విచారణ జరగగా నేరం రుజువై నలుగురు నిందితులకు 12 సంవత్సరాల కఠిన కారాగార శి క్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2 లక్షల జరిమానా వి ధిస్తూ తీర్పు వెలువడింది. ఈ కేసులో పబ్లిక్ ప్రాసి క్యూటర్ డొంకెన రవి కీలకంగా వాదనలు వినిపిం చారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ బృందాన్ని ఉన్న తాధికారులు అభినందించారు.

# మల్లా రాజిరెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే

**మంథని ఏప్రిల్ 7 (నినాదం) :** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు మల్లా రాజిరెడ్డిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కలిశారు. మంగళవారం రాజిరెడ్డి స్వగ్రామమైన మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రులపల్లికి మొదటి సారి రాగా విషయం తెలుసుకున్న పుట్ట మధూకర్ అక్కడకు వెళ్లి ఆయనను పలకరించారు. 40ఏండ్లు అజ్ఞాత జీవితం గడిపిన ఆయనను కలిసి నాటి నేటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మధూకర్ ఆనాడు ఉద్యమంలో ఎదురైన సంఘటనలు, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల కోసం ఆనాడు అడవిబాట పట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపిన అనుభవాలను పుట్ట మధూకర్‌కు వివరించారు. సుమారు అరగంట పాటు ఆయనతో ముచ్చటించి నేటి పరిస్థితులపై తమ తమ అనుభవాలను పంచుకున్నారు.

# చింతలపల్లె పాఠశాలలో వార్షికోత్సవం







**ధర్మారం ఏప్రిల్ 7 (నినాదం) :** మండలంలోని చింతలపల్లి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం మరియు ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ పి ఎం షేర్ క్ మరియు మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఈ కార్యక్రమం చేయడం అభినందనీయమని,తల్లితండ్రులు అందరూ చింతలపల్లి గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాల కు తమ తమ పిల్లలను పంపిం చాలని, అన్నారు. మండలం లో ప్రీ ప్రైమరీ పాఠశాల చింతలపల్లి ఒకటే ఉన్నందున తల్లితండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అని, ఎంఈఓ అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సూర రజిత వెంకటేశం, సెక్రటరీ ప్రకాష్ వార్డు సభ్యులు లత,శంకరమ్మ, కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత ,ప్రీ ప్రైమరీ టీచర్ కె స్రవంతి, ఆయా కె వెన్నెల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్. విజయ విద్యార్థుల తల్లి తండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 8 ఏప్రిల్ 2026


## తవ్వకాలు జరిపే సమయంలో

# ముందస్తు సమాచారం ఇవ్వాలి

**సిబియుడి యాప్‌ను వినియోగించుకోవాలి**



**గద్వాల బ్యూరో ఏప్రిల్ 7 (నినాదం) :** జోగులాంబ గద్వాల జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా సంబంధిత శాఖలు తమ అవసరాల నిమిత్తం తవ్వకాలు జరిపే సమయంలో టెలికాం కేబుల్స్‌కు నష్టం జరగకుండా ముందస్తు సమాచారం ఇవ్వడం సిబియుడి (కాల్ బిఫోర్ యు డిగ్) యాప్ ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కనెక్టివిటీ, సమన్వయంపై దృష్టి పెట్టడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి త్రైమాసికం టెలికాం కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. టెలికాం సేవలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ మెరుగుదల, ఆయా విభాగాల మధ్య సమన్వయం ప్రధానమని పేర్కొన్నారు. రోడ్లు మరియు భవనాలు, పంచాయతీ రాజ్, విద్యుత్, మున్సిపల్, తదితర సంబంధిత శాఖలు తప్పనిసరిగా ఈ యాప్ ఉపయోగించాలని సూచించారు. తవ్వకాల సమయంలో టెలికాం కేబుల్స్‌కు నష్టం జరగకుండా ముందస్తు సమాచారం ఇవ్వడం ఈ యాప్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. టెలి కమ్యూనికేషన్ చట్టం ప్రకారం టెలికాం నెట్వర్క్‌కు నష్టం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యులు వెంటనే సమస్యను పరిష్కరించి నివేదిక సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని మారుమూల ప్రాంత గ్రామాలలో ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించేందుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. భారత్ నెట్ ప్రగతిని సమీక్షిస్తూ, చాలా గ్రామ పంచాయతీలకు కనెక్టివిటీ అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్యంగా ఆశావహ బ్లాక్‌గా గుర్తించిన గట్టు మండలంలోని మిగిలిన గ్రామాలకు తక్షణం కనెక్టివిటీ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సురక్షితమైన, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించడానికి ఒకే విధమైన లీజ్ లైన్ వ్యవస్థపై కూడా ఆలోచించాల్సి ఉందన్నారు. గ్రామపంచాయతీలలో ఇంటర్నెట్ సమస్యలు, కాల్ డ్రాప్స్ వంటి అంశాలపై డేటా సేకరించి, డిజిటల్ భారత్ నిధి ద్వారా మొబైల్ టవర్స్, ఇతర సదుపాయాల కోసం ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ ఎస్ డిఈ లక్ష్మీకాంత్, టీ ఫైబర్ జోనల్ మేనేజర్ ఈశ్వర్, జిల్లా మేనేజర్ వేణు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ సంఘం ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేత




**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 7, (నినాదం):** ఉపాధ్యాయులు పి ఆర్ టి యు టి ఎస్ నందు సభ్యత్వం కలిగి అకాల మరణం సంభవించినప్పుడు పి ఆర్ టి యు టి ఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి ఆ ఉపాధ్యాయ కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుంది. నారాయణ పేట పట్టణం లో పనిచేస్తూ ఫయాజ్ ద్దీన్ పి ఆర్ టి యు టి ఎస్ సభ్యులు అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు కౌసర్ బేగం, ఫసి యొద్దీన్ లకు మంగళవారం నాడు నారాయణ పేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందా రాజ్, జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా పి ఆర్ టి యు టి ఎస్ సంక్షేమ నిధి నుండి వచ్చిన లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ కష్టకాలంలో ఉపాధ్యాయల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట మండలం ఎంఈఓ బాలాజీ, ఎం డి ఎం ఇంచార్జి యాదయ్య శెట్టి, పట్టణ అధ్యక్షురాలు వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్, మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, దామర్ గిద్ద అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి ,ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం హనీఫ్ పి ఆర్ టి యు నాయకులు నరేష్,శ్రీనివాస్, అరవింద్, బాలాజీ, వెంకట్రాములు, నాజనీన్, సునీత అధిక సంఖ్య లో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 7 (నినాదం) :** ఈనెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే సార్వత్రిక ఎస్ఎస్ సి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్ సి పరీక్షలకు సంబంధించి మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 528 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. అలాగే సార్వత్రిక ఇంటర్ పరీక్షలు 748 మంది విద్యార్థులు రాస్తున్నారని, నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సిఎస్ లు, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు నిర్దేశిత సమయాల్లో అదనపు బస్సులు నడిపి ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాలని ఆర్టిసి అధికారులకు సూచించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు చేరవేయాలని, పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోలీసు భద్రత నడుమ సంబంధిత తపాలా కార్యాలయానికి చేరవేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సార్వత్రిక పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను జిల్లాలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఎస్పి మొగిలయ్య, డిఇఓ విజయలక్ష్మి, విద్యుత్, వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు

# మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**చదువులో ప్రతిభ చాటి ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 7 (నినాదం) :** గురుకుల విద్యాల యాల్లో ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఉండవెల్లిలోని ప్రభుత్వ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, భోజనశాల, నిల్వ గది, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంట గదిలో ఎల్లప్పుడూ శుభ్రతను పాటిస్తూ, ఆరోగ్యానికి అనుకూలమైన వాతావరణం ఉండేలా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టోర్ రూమ్ లో అవసరమైన సరుకులు తగిన మోతాదులో నిల్వ ఉంచాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని ఆదేశించారు. తరువాత విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్ భోజనం, క్రీడా సమయం, తరగతులు, మరుగుదొడ్ల పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణపై వివరాలు తెలుసుకోగా, విద్యార్థినులు సంతృప్తికరంగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థినులు బాగా చదివి రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలన్నారు. మరుగుదొడ్లతో సహా ప్రతి రూమ్ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనుమతి లేని వ్యక్తులను పాఠశాల ప్రాంగణంలోకి అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ధరణీషా, ఎంపీడీఓ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు ఎలిజబెత్, పాఠశాల సిబ్బంది,విద్యార్థినులు, తదితరులున్నారు.

# కట్టెల పొయ్యి దిక్కయ్యింది..!

**వంటగ్యాస్ కోసం పేదల ఎదురుచూపు.**

**వందల సార్లు ఫోన్ చేసిన రాని ఓటీపీ**

**ఓటీపీల కొరతను సాల్వ్ చేయండి**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్7 ( నినాదం) :** కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు సిలిండర్ కోసం ఎదురుచూపులు చూసి చివరికి కట్టెల పొయ్యే దిక్కయ్యింది మంత్రి సొంత ఇలాఖలో వంట గ్యాస్ కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం చర్చనీయాంశంగా మారింది. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో ఇండియా గ్యాస్ కొరత నెలకొంది. ఆయా మండలాల లోని ప్రజలు గ్యాస్ కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. బుకింగ్ కొరకు ఫోన్లో ప్రయత్నించగా ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఓటిపి మాత్రం రావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లు ఉన్నాయా లేవా అనవసరంగా ఓటీపీ పేరుతో పేద ప్రజలను మభ్య పెడుతున్నారా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ చేస్తున్న క్రమంలో ఓటీపీకి బదులుగా 8 గంటల వరకు మీకు ఓటీపీ వస్తుందని మెసేజ్ కూడా వస్తుంది తీరా చూస్తే ఎనిమిది గంటలు వేచి చూసినా రావడలేదని భాదితులు చెప్తున్నారు. మరి కొందరికి 4 గంటల్లో ఓటీపీ వస్తుందని మెసేజ్ వస్తుంది కానీ రావడం లేదు. ఇలా అవే మెసేజ్ లు దాదాపుగా ఒక నెల రోజుల పాటు రావడం ఆయా గ్రామంలో చర్చనీయాశంగా మారింది ఇక నెల నుంచి బుకింగ్ నంబర్స్ కి డయల్ చేసినప్పటికీ ఓటీపీ మాత్రం రావడం లేదని నిరాశతో ప్రజలు కట్టెల పొయ్యితో సర్దుకుపోతున్నారు. ఇప్పటికైనా బుకింగ్ చేసుకున్న ప్రతి ఒక్కరికి వంట గ్యాస్ సిలిండర్ల కొరత తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వంట గ్యాస్ కోసం పలు గ్రామాల ప్రజలు బుకింగ్ చేసుకున్న ఓటీపీ రాకపోవడంతో గత నెల రోజులుగా వంటగ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నారు. వంట గ్యాస్ సమస్య తీవ్ర మావడంతో చేసేదేమీ లేక కట్టెల పొయ్యిపై వంటలు చేస్తున్నారు. ఒక్కో సందర్భంలో కట్టెలు కూడా దొరకకపోవడం తో సమస్య తీవ్రతరమైతుంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వంట గ్యాస్ కొరత సమస్య తీర్చాలి. తరుణ్ పెంట్లవెల్లి.

# వధువును ఆశీర్వదించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం) :** గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బల్మూరి శ్రీనివాసులు కుమార్తె భవాని వివాహ ప్రధానం కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం హాజరై కాబోయే వధువుకు అక్షింతలు వేసి హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వివాహ వేడుక విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు పలుస రమేష్ గౌడ్, శ్రీనివాసపురం నరసింహ, గ్రామ సర్పంచ్ పలుస శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, శ్రావణ్ కుమార్, మాజీ ఎంపిటిసి విష్ణువర్ధన్, బిలకంటి రాజు, కావలి కృష్ణ, కృష్ణారావు, తెలుగు శేఖర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ బండల కోసం నీరిక్షణ..



**పోలీసుల పహారా నడుమ పంపిణీ..**

**పాలేరు ఏప్రిల్ 07( నినాదం) :** గ్యాస్ బండలు పంపిణీ పక్రియ రోజు రోజు కు ఉద్రిక్తతంగా మారుతుంది. చివరకు పోలీసులు పహారా నడుమ గ్యాస్ బండలు పంపిణీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్యాస్ బండలను మంగళవారం పంపిణీ ప్రక్రియ ను చేపట్టారు. కాగా ఏజెన్సీ వారి కి కేవలం 60 బండలు మాత్రమే వచ్చాయి. బుకింగ్ చేసుకున్న వారు దాదాపు 200 మంది వినియోగదారులు చేరుకున్నారు. పంపిణీ ప్రక్రియ కు ఇబ్బం దిగా మారటంతో వినియోగదారులు ఎండ తీవ్రత కు తట్టుకోలేక అగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసా రిగా ఏజెన్సీ కార్యాలయం లోకి చోరబడటంతో ఉద్రిక్తతంగా మారింది. అరుపులు, కేకలు, తోపులా ట మధ్య గందరగోళంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని వినియోగదారులను బయటకు పంపించారు. రోజుల తరబడి గ్యాస్ బండల కోసం వస్తు న్నామని ఇంకెన్నాళ్లు తిరగాలని నిర్వహాకులు, పోలీసుల తో వాగ్వివాదం కు దిగారు. పోలీసులు 60 బండలకు సంబంధించిన గ్యాస్ పుస్తకాలను తీసుకుని ఒక్కొక్కరిని పేర్లు పిలిచి వీరు మాత్రమే ఇక్కడ ఉండాలని. మిగతా వారు అంతా వెళ్లాలని ఆదేశించారు. దీంతో విని యోగదారులు తాము ఇంకా ఎంత కాలం తిరగాలని వాదన 'కు దిగారు. ఏఎస్సై లతీఫ్ షరీఫ్ ఆందోళనకారులతో చర్చించి బుకింగ్ మేరకు సీరియల్ గా పంపిణీ,జరుగుతుందని. ఎవరూ ఆందోళన చెందవద్దని నచ్చజెప్పారు. పోలీసుల పహారా నడుమ గ్యాస్ బండలను పంపిణీ చేశారు. చాలా వరకు వినియోగదారులు అగ్రహం వ్యక్తం చేశారు. బుకింగ్ చేసుకున్న వారికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.



# పాత కక్షలే హత్యకు కారణం

**మృతుని,నిందితుల మధ్య భూమి ఆస్తి ,పందుల పెంపకం వివాదాలు**

**ముందస్తు ప్రణాళికతో హత్య**

**హత్య చేసేందుకు టిప్పర్ డ్రైవర్ తో రెండు లక్షలకు ఒప్పందం**

**టిప్పర్, కారు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం**

**కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి**




**కల్వకుర్తి, ఏప్రిల్ 7 (నినాదం) :** పాత కక్షలే హత్యకు ప్రధాన కారణమని, మృతునికి నిందితుల మధ్య భూమి ,ఆస్తి, పందుల పెంపకం కార్యకలాపాలకు సంబంధించి దీర్ఘకాలికంగా ఉన్న వివాదాల కారణంతోనే ముందస్తు ప్రణాళికతో హత్యకు పాల్పడ్డారని కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం కల్వకుర్తి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 4వ తేదీన ఒక హత్య కేసు నమోదు అయిందని, అట్టి కేసును మూడు రోజులలో చేదించాడం జరిగిందని డిఎస్పి తెలిపారు. వెల్దండ మండల కేంద్రానికి చెందిన రుద్రాక్షల సాయిలుకు ముగ్గురు భార్యలు ఉన్నారు. పెద్ద భార్య జంగమ్మకు కృష్ణయ్య పెద్ద వెంకటమ్మ, చిన్న వెంకటమ్మ, రెండో భార్య అంజనమ్మకు శివ శంకర్, మహేష్ సంతానం కలదు. పెద్ద భార్య కుమార్తె పెద్ద వెంకటమ్మకు కల్వకుర్తిలో ఉన్న పందుల షెడ్డును 2023లో తొలగించగా సాయిలు వెల్దండ తన వ్యవసాయ పొలంలో పందుల షెడ్డు పెట్టించినాడని, తన కూతురుకు 20 గుంటల పొలం రిజిస్ట్రేషన్ చేసేందుకు వెల్దండలో స్లాట్ బుక్ చేయగా రుద్రాక్షల మహేష్ అడ్డుకున్నాడని తండ్రి పై కోపంతో ఉన్న రెండో భార్య పిల్లలు మహేష్ ,శివశంకర్ లు తరచూ గొడవ పడేవారని, గతంలో కూడా పోలీస్ స్టేషన్లో కేసులు కావడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. గతంలో బెల్లంకొండ రాములు కు చెందిన పందులు దొంగతనమైన విషయంలో మనుపాటి పవన్, మనుపాటి శివ, మనుపాటి అన్వేష్ లు కల్వకుర్తిలో పందుల దొంగతనం చేసి వెల్దండల గల పందుల షెడ్డులో ఉంచారని మహేష్ , బెల్లంకొండ రాములు కు వారే సమాచారం ఇచ్చి కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసు పెట్టించారని, వారి పందులను తీసుకువెళ్లేందుకు వెల్దండ పందుల షెడ్డు వద్దకు వెళ్లగా అక్కడ జరిగిన గొడవల్లో నిందితులు బెల్లంకొండ రాములును చంపడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఇట్టి విషయంలో కూడా నిందితులు జైలుకు వెళ్లడం జరిగిందన్నారు. మహేష్ ఎరుకల సంఘం అధ్యక్షులు కావడంతో మహేష్ రోజుకు ఎదుగుతుండడంతో మమ్మల్ని బ్రతకనివ్వడం లేదని ఏ విధంగానైనా మహేష్ ను చంపాలని నిందితులు ముందస్తు ప్రణాళిక ప్రకారం టిప్పర్ డ్రైవర్ తో మాట్లాడి మహేష్ కారు ను టిప్పర్ తో ఢీ కొట్టి అనంతరం చంపి యాక్సిడెంట్ గా చిత్రీకరించాలనుకున్నారని డీఎస్పీ తెలిపారు. రంజాన్ ముందు టిప్పర్ డ్రైవర్ అయిన బురాన్ కు లక్ష రూపాయలు ఇచ్చి 20 రోజులకు లక్ష నిందితులు ఇచ్చారన్నారు. ఈనెల రెండవ తేదీన అన్వేష్, శివలు వెళ్లి రుద్రాక్షల మహేష్ ను టిప్పర్ తో ఢీ కొట్టి చంపడానికి రావాల్సిందిగా కోరడంతో టిప్పర్ డ్రైవర్ బురాన్ ఈనెల 3వ తేదీన టిప్పర్ తీసుకొని వస్తానని చెప్పాడన్నారు. పథకం ప్రకారం పవన్, అన్వేష్, శివలు కలిసి మహేష్ ను కల్వకుర్తికి పిలిపించుకుని అతనితోనే తిరుగుతూ సాయంత్రం వరకు అతని కారులోనే ఉండి, సాయంత్రం దిగి వెల్దండ లో ఉన్న వాళ్ళ మామ రుద్రాక్షల కృష్ణయ్య కారు పిలిపించుకుని నలుగురు కలిసి అక్కడి నుండి మహేష్ ను అనుసరిస్తూ వెల్దండకు వచ్చి మహేష్ వెల్దండలో గల పాల కేంద్రం దగ్గర ఆగగా వాళ్లను వెల్దండ స్కూల్ దగ్గర దింపి రుద్రాక్షల కృష్ణయ్య వెళ్లిపోవడంతో టిప్పర్ డ్రైవర్ కు అడ్రస్ చెప్పగా అతను వెల్దండ స్కూల్ దగ్గరికి టిప్పర్ తీసుకొని రావడం జరిగిందని, అన్వేష్ శివ లు టిప్పర్ ఎక్కి పవన్ ను స్కూల్ దగ్గరే ఉంచి క్రషర్ వద్దకు వెళ్లారు. స్కూల్ దగ్గర ఉన్న పవన్ మహేష్ తన రెడ్ కలర్ మారుతి కారులో బయలుదేరాడని సమాచారం ఇవ్వగా మహేష్ వస్తున్న కారుని గమనించి వాళ్లు టిప్పర్ తో ఎదురుగా వచ్చి కార్ ను ఢీ కొట్టిన అతను బతికే ఉన్నాడని చూసి టిప్పర్ డ్రైవర్ మహేష్ కాళ్లు పట్టుకోగా అన్వేష్ , శివలు మహేష్ తల ముఖం పైన గుద్ది చంపి టిప్పర్ అక్కడే వదిలిపోయారని డీఎస్పీ తెలిపారు. హత్యకు పాల్పడిన నిందితులను మంగళవారం కల్వకుర్తి పట్టణ సమీపంలో గల తిమ్మరాశి పల్లి గ్రామ శివారులో గల నిందితుల పందుల షెడ్డు దగ్గర పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నిందితుల నుండి టిప్పర్, కార్ తోపాటు ఆర్ సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పి తెలిపారు. కేసును త్వరగా చేదించి నేరస్తులను పట్టుకొని రిమాండ్కు తరలించినందుకు వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి, సహకరించిన వెల్దండ ఎస్సై కురుమూర్తి తో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, డి.ఎస్.పి వెంకట్ రెడ్డిలు అభినందించారు.

బుధవారం, తెలంగాణ
08 ఏప్రిల్ 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జోనల్ కమిషనర్ పింకేష్ లలిత్ కుమార్‌ను కలిసిన ధమ్మని శ్రావణ్ కుమార్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నినాదం) :** కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ లలిత్ కుమార్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛమందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సర్కిల్ సుచిత్ర నుండి నార్త్ ఎన్సీఎల్ వరకు నేషనల్ హైవే కి ఇరు ప్రక్కల ఉన్న జీడిమెట్ల, పేట్ బషీరాబాద్ రెవెన్యూ ప్రాంతాలలో ఉన్న షాపింగ్ మాల్స్, హోటల్స్, హాస్పిటల్స్, సినిమా హాల్స్ వంటి వాణిజ్య సంస్థలు కొంపల్లి రెవిన్యూ లో ఉన్నట్లు సూచించడాన్ని(వారి బోర్డులపై రాయడం) ను తీవ్రంగా తప్పుపట్టారు. ఏ రెవిన్యూ ప్రాంతంలో ఉన్న సంస్థలను ఆ రెవెన్యూ ప్రాంతం పేరును ప్రస్తావించాలని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. జీడిమెట్ల పెట్బషీరాబాద్ ప్రాంతాలలోఉన్న సంస్థలను కొంపల్లి ప్రాంతం పేరు చెబుతూ ప్రస్తావిస్తుంటే జీడిమెట్ల, పేట్ బషీరాబాద్ లోని ప్రజల మనోభావాలు దెబ్బతింటునాయని జోనల్ కమిషనర్ కు ఆయన వివరించారు. జీడిమెట్ల గ్రామం మెయిన్ రోడ్డు (పోస్ట్ ఆఫీస్ నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు) ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా రోడ్డుకిరువైపులా ఉన్న ఫుట్ పాత్ ను తొలగించి రోడ్డు విస్తరణను పెంచి నూతనంగా రోడ్డు వేయుటకు కోటి పది లక్షల తో నిధులు మంజూరైనాయని జోనల్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. త్వరితగతన పనిని చేపట్టి త్వరగా రోడ్డు పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమస్యలపై వెంటనే తగిన చర్యలు వెంటనే చేపట్టాలని జోనల్ కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేమ్స్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేక్ శ్రీనివాస్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల ప్రవీణ్ కుమార్, బి సత్యనారాయణ, నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్‌కు దళితరత్న అవార్డు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 7 (నినాదం):** బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ మల్లికార్జున జిల్లా మల్కాజిగిరిలో నిర్వహించిన ఉత్సవాలలో మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ కి చెందిన గ్యార ప్రవీణ్ కుమార్‌కు కలెక్టర్ చేతుల మిదుగా దళితరత్న అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తాను చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు ను అందజేయడం సంతోషంగా ఉందని, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసెందుకు ముందుంటామని తెలిపారు.

## భూములు రీ సర్వేపై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా తూప్రాన్ ఆర్డిఓ జైయచంద్ర రెడ్డి





**చేగుంట : ఏప్రిల్ 7 (నినాదం):** మంగళవారం చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో భూ భారతి లో భాగంగా, రి సర్వే, గురించి గ్రామ సభ పెట్టడం జరిగింది, గ్రామంలోని ప్రతి భూమిని సర్వే చేసి, భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ సభ పెట్టడం జరిగింది. గ్రామంలో ఉన్న 6505.09 ఎకరాలు భూమిని ,ఫారెస్ట్ , ప్రభుత్వ భూములు, పట్టా భూములు, మరియు ఇరిగేషన్ భూములు సర్వే చేస్తామని తాసిల్దార్ మరియు సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి తెలిపినైనది. ఈ గ్రామ సభలో రెవిన్యూ డివిజనల్ అధికారి తూప్రాన్ , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కిషన్ , చేగుంట తాసిల్దార్ శివ ప్రసాద్ , తూప్రాన్ డిపో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుజాత , ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ , రెవెన్యూ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీరు, మజ్జిగ పంపిణీ



**పాలేరు ఏప్రిల్ 07( నినాదం):** నేలకొండపల్లి స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద భక్త రామదాసు సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం మంచినీరు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బ్యాంక్ మేనేజర్ వినోద్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య సర్వీస్ సొసైటీ కార్యదర్శి గెల్ల వెంకటరమణ గుప్తా కోశాధికారి దండా రవీంద్రబాబు చలివేంద్రం క్యాంప్ చైర్మన్ బండారుపల్లి నాగేశ్వరరావు మాజీ అధ్యక్షులు గల్లా జగన్మోహన్రావు వల్లం చెట్ల భాస్కరరావు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ ఏటుకూరి వెంకట రామారావు ఎలమంది లెనిన్ ఈసీ సభ్యులు చావా గణపతరావు కొడారు వెంకటాచారి తెల్ల గుర్ల లింగస్వామి చెట్ల భాస్కర్ రెడ్డి షేక్ ఖాసీం సాహెబ్ కందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృత్యుపాశంగా మారిన మయికోడ్ - బోరంచ రహదారి

**నిత్యం ప్రాణాలతో చెలగాటం!?**

**ఒకవైపు లోతైన బావి.. మరోవైపు ప్రమాదకరమైన కాలువ..**

**వణుకుతున్న ప్రయాణికులు**







అధికారులు చర్యలు తీసుకోవాలని 20 గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 07 (నినాదం):** సుమారు 20 నుండి 30 గ్రామాల ప్రజలకు ప్రధాన అనుసంధానంగా ఉన్న ఆ రహదారి ఇప్పుడు నరకానికి ద్వారంలా మారింది. మనూర్ మండలం, మయికోడ్ రానాపూర్, తుమ్నూ5ర్, ప్రసిద్ధ బోరంచ టెంపుల్, ఉసిరకపల్లి, రాయిపల్లి, ముగదంపూర్, లింగంపల్లి, దూదగొండ వంటి గ్రామాల ప్రజలు అనునిత్యం భయం గుప్పిట్లోనే ప్రయాణం సాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడం, ఒకవైపు లోతైన బావి, మరోవైపు భారీ కాలువ ఉండటంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని వాహనదారులు వణికిపోతున్నారు.

**గతంలో విషాదం.. నేటికీ అదే దుస్థితి!**

గతంలో ఇదే మార్గంలో ప్రయాణిస్తూ మయికోడ్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో సహా బావిలో పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి ఘోర కలివిడి జరిగినప్పటికీ, అధికారుల అలసత్వం మాత్రం వీడటం లేదు. కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కానీ, రక్షణ కంచెలు కానీ ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

**బిక్కుబిక్కుమంటున్న స్కూల్ బస్సులు - రైతులు**

ఈ రహదారి గుండా నిత్యం వందలాది మంది విద్యార్థులతో కూడిన స్కూల్ బస్సులు, వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు ప్రయాణిస్తుంటారు. రోడ్డు కుంగిపోయి, అంచులు ఊడిపోయి ఉండటంతో ఎదురుగా ఏదైనా వాహనం వస్తే పక్కకు తప్పుకోవాలన్నా మృత్యువు నోట్లోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. "మా ప్రాణాలకు ఎవరు బాధ్యులు?" అని స్థానిక రైతులు, ప్రయాణికులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

**అధికారులు మేల్కొనేది ఎప్పుడు?**

సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, రక్షణ గోడలు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరో నిండు ప్రాణం బలికాకముందే పాలకులు,

## వారం రోజుల పాటు పలు ఆరోగ్య కార్యక్రమాలు





**• కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి బ్యూరో , ఏప్రిల్ 7 (నినాదం):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5కే రన్ కార్యక్రమం మెడికల్ కాలేజీ నుండి ఐబి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా మాత్రమే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. సాధారణంగా 40-50 ఏళ్ల తర్వాతే ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతుందని, కానీ ప్రస్తుత యువత ముందుగానే ఆరోగ్యంపై దృష్టి సారించడం శుభపరిణామమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం వైద్యులు సరైన జీవనశైలిపై మార్గదర్శకాలు అందించాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినట్లుగా, సమతుల్య ఆహారం, వ్యాయామం, పరిశుభ్రత, మానసిక ప్రశాంతత ఆరోగ్యానికి ప్రధాన అంశాలు. యువత ఈ అంశాలను పాటించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని, జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. శాస్త్రసమ్మత జీవనశైలిని అనుసరించడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. రోజువారీ జీవితంలో ఒత్తిడి, చిరాకు వంటి సమస్యలను తగ్గించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. యువత ఆరోగ్య పరంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, డీఎస్పీ సత్తయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మెడికల్ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## ముల్కనూరులో దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపనకు భక్తుల విరాళాలు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 7 (నినాదం):** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠాపన పనులు వేగంగా కొనసాగుతుండగా, భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చుతున్నారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణంలో భాగంగా గొల్ల కేతమ్మ దేవతకు జక్కుల సరోజన -- మొగిలి పుస్తెలు, మట్టెలు సమర్పించారు. అలాగే బలిజ మేడాలమ్మ దేవతకు గిరబోయిన స్వరూప -- కుమారస్వామి పుస్తెలు, మట్టెలు అందించారు. శ్రీకృష్ణుని విగ్రహానికి జక్కుల యాదమ్మ -- ప్రకాశం రూ.50,116 నగదు విరాళంగా అందజేశారు. ఇక శ్రీ మల్లికార్జున స్వామి వారి కిరీటాన్ని శ్రీమతి దొండ రాణి -- మల్లయ్య సమర్పించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం కుల పెద్దలు మాట్లాడుతూ, దేవాలయ అభివృద్ధికి భక్తులు ఇలాంటి సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. దేవతల ప్రతిష్ఠాపనలో భాగంగా పుస్తెలు, మట్టెలు సమర్పించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా భక్తులు ఇదే విధంగా సహకరించాలని వారు కోరారు.

# సీడ్ లైసెన్స్ పేరుతో భారీ వసూళ్లు

**• ఏసీబీ వలలో అగ్రికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (నినాదం):** అమాయక వ్యక్తుల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ ఓ అవినీతి తిమింగలం చివరకు ఏసీబీ అధికారులకు చిక్కింది. సీడ్ కంపెనీ లైసెన్స్ ఇప్పిస్తానంటూ లక్షల్లో లంచం డిమాండ్ చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ అసోసియేట్ డీన్ గోవర్ధన్‌ను మంగళవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడు తన సీడ్ కంపెనీ లైసెన్స్ కోసం గత ఏడాది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. 2025 మార్చి నుంచి అతని అప్లికేషన్ లాగిన్‌లోనే పెండింగ్‌లో ఉంది. తన లైసెన్స్ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో ఆందోళనలో ఉన్న బాధితుడిని గమనించిన అసోసియేట్ డీన్ గోవర్ధన్, తనకు ఉన్న పలుకుబడితో లైసెన్స్ వచ్చేలా చేస్తానని నమ్మబలికాడు.




లైసెన్స్ఇప్పించినందుకు గాను రూ. 1,25,000 లంచం డిమాండ్ చేశాడు.బాధితుడు ఇప్పటికే రూ. 25,000 ఆన్‌లైన్ ద్వారా గోవర్ధన్ అసిస్టెంట్ కు చెల్లించాడు. వెంటనే అప్రూవల్ అయ్యింది. మిగిలిన లక్ష రూపాయల కోసం గోవర్ధన్ పదేపదే ఫోన్ చేస్తూ బాధితుడిని వేధించసాగాడు.?గోవర్ధన్ వేధింపులు భరించలేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు మంగళవారం లక్ష రూపాయల నగదును గోవర్ధన్‌కు అందజేస్తుండగా, ఏసీబీ డిఎస్పి గంగసాని శ్రీధర్ బృందం మెరుపు దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకుంది.

"బాధితుడి ఫిర్యాదు మేరకు నిఘా ఉంచి, లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా గోవర్ధన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నాం."

**--- గంగసాని శ్రీధర్, ఏసీబీ, డి.ఎస్.పి**

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తే ఇలా అక్రమ వసూళ్లకు పాల్పడటం యూనివర్సిటీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టిన అధికారులు, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం






**పాలేరు ఏప్రిల్ 07( నినాదం):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి చెరువు మాదారం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో చెరువు మాదారం గ్రామంలో,ప్రజా ఆరోగ్యము,పరిశుభ్రత , జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, బీపీ,వంటి అనేక ఆరోగ్య సమస్యలపై ర్యాలీ నిర్వహించి, మానవ హారమును ఏర్పాటు చేసి అవగాహనను కల్పించారు ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ప్రసంగిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అని కేవలం వ్యాధులు లేకపోవడమే ఆరోగ్యం కాదు, శారీరక, మానసిక మరియు సామాజికంగా పరిపూర్ణ స్థితిలో ఉండటమే అసలైన ఆరోగ్య అని తెలుపుతూ 70% ఆరోగ్య సమస్యలను సరైన ఆహార నియమాలు, యోగ లేదా వ్యాయామము వంటి పద్ధతులు ద్వారా నియంత్రించుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా పెరిగిన సాంకేతిక ప్రగతి ద్వారా ఆరోగ్యం కోసం విజ్ఞానంతో కలిసి నిలబడదాం" అని పిలుపునిస్తూ తరచుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలను చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చని,మరియు చిన్నపిల్లలు ముఖ్యంగా యువత,జంక్ ఫుడ్, సిగరెటు మందు మరియు గంజాయి వంటి మత్తు పదార్థాలు, బెట్టింగ్ వంటి వ్యసనాల జోలికి దూరంగా ఉండటం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సన, సిహెచ్ఓ శాంతి రాణి హెచ్ ఈ ఓ చంద్రశేఖర్,హెడ్ నర్సింగ్ అధికారి మార్తమ్మ సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, విజయ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి తరఫున జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాస్థాయి అవార్డులను పొందిన డాక్టర్ సన ని మరియు హెచ్ ఇ ఓ వీరన్న ని ప్రత్యేకంగా అభినందించారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం) :** ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని వనపర్తిశాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినరెండేళ్లలో నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు. ఒక్కో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి రూ. 5 లక్షలు చెల్లించి వారి సొంతింటి కల నెరవేరుస్తుందని అన్నారు. దాంతో ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత గూడు ఏర్పాటు చేసుకున్నామనే ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే రేషన్ కార్డులు లేని ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు ఇచ్చి వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదల ఆకలి తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 178 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు ఆయన ఒక లక్ష 116 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అధికారులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ

08 ఏప్రిల్ 2026


## రంగాపురం అంగన్వాడీ కేంద్రంపై ఆకస్మిక తనిఖీ

### చిన్నారుల అభివృద్ధిలో రాజీ లేదన్న సర్పంచ్ మాధురి రాజు

### పోషకాహారం, హాజరు, నిర్వహణపై సమగ్ర పరిశీలన




**నల్లబెల్లి, ఏప్రిల్ 7 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మండలంలోని రంగాపురం గ్రామ అంగన్వాడి కేంద్రంలో నిర్వహణపై సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కేంద్రంలో చిన్నారుల హాజరు రిజిస్టర్‌లు, ఆహార పంపిణీ విధానం, శుభ్రత, విద్యా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలను సూక్ష్మంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్యా సేవలు ప్రతి చిన్నారికి సమర్థంగా అందేలా అంగన్వాడి సిబ్బంది కట్టుదిట్టమైన బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. కేంద్రంలో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిమాణం, సమయపాలన వంటి అంశాలలో లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, శారీరక--మానసిక వికాసం గ్రామ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలు కేవలం ఆహార పంపిణీ కేంద్రాలు మాత్రమే కాకుండా, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రాథమిక విద్యా కేంద్రాలుగా మారాలని ఆమె సూచించారు. ప్రతి తల్లిదండ్రి కూడా పిల్లలను క్రమం తప్పకుండా కేంద్రానికి పంపేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.అంగన్వాడి కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ మాధురి రాజు స్పష్టం చేశారు.

## మల్లారం అంగన్వాడిలో ఆరోగ్య లక్ష్మి పథకం

### తల్లి, శిశు ఆరోగ్యానికి బలమైన బాట



**మల్లారం, ఏప్రిల్ 07 (నినాదం) :** మల్లారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సమగ్ర శిశు అభివృద్ధి సేవలులో భాగమైన ఆరోగ్య లక్ష్మి పథకం జోరుగా అమలవుతూ గ్రామంలో తల్లి-శిశు ఆరోగ్యానికి బలమైన బాట వేసుతోంది. పోషకాహారం, ఆరోగ్య సేవలను ఒకేచోట అందిస్తూ గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటోంది.ప్రతిరోజూ గర్భిణీలు, బాలింతలకు వేడి వంట భోజనం, గుడ్లు, పాలు వంటి పోషకాహారం అందించడంతో పాటు చిన్నారుల ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారు. ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని టీకాలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రాజయ్య, ఉప సర్పంచ్ అవేర్నెని పురుషోత్తం రావు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, బాలింతలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.గ్రామంలో అంగన్వాడి సిబ్బంది సేవలు అభి నందనీయమని గ్రామస్తులు తెలిపారు.

## క్రీడా మైదానం ఏర్పాటుకు వినతి

### యువత అభివృద్ధికి క్రీడా వసతులు అవసరం


### సర్పంచ్ కుంజా జాను



**అశ్వాపురం, ఏప్రిల్ 7 (నినాదం):** అశ్వాపురం మండలంలోని తుర్రం వారి గూడెం గ్రామపంచాయతీలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని సర్పంచ్ కుంజా జాను, ఉప సర్పంచ్ ధారావత్ హర్ష నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురం తాసిల్దార్ సూర్య ప్రకాష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఇటీవల తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సూర్య ప్రకాష్ ను శాలువాతో సన్మానించారు. గ్రామంలో యువతకు క్రీడలపై ఆసక్తి ఉన్నప్పటికీ సరైన మైదానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు.క్రీడా మైదానం ఏర్పాటు చేస్తే యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి రావడమే కాకుండా, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.వినతిపై స్పందించిన తాసిల్దార్ సమస్యను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్




**గుండాల,ఏప్రిల్ 7 (నినాదం):** గుండాల మండలంలో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, గడ్డం లాలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2025-26సం"మద్దతు ధర క్వింటాకు 2400 రూ ఉండగా ప్రవేట్ వ్యాపారస్తులు 1800 రూపాయలకే కొంటున్నారని, యాసంగి సీజన్ లో అనేక కష్టాలు పడుతూ మొక్కజొన్న పంటను పండిస్తే రైతులకు కనీసం పెట్టుబడి కూడా రావట్లేదని వాపోయారు. ప్రభుత్వం మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా మండల తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ శాఖ అధికారి స్పందించి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు యాసారపు వెంకన్న, పర్శిక రవి, ఈసం కృష్ణ, కల్తి మల్లన్న, మానాల ఉపేందర్, పాయం ఎల్లన్న, బానోతు లాలు తదితరులు పాల్గొన్నారు.

# రేలకుంటలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### గ్రామాల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మాధవరెడ్డి చొరవతో

### వేగవంతమైన పనులు



**నల్లబెల్లి, ఏప్రిల్ 7 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేలకుంట గ్రామంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ హేమలత శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని గ్రామాలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ముఖ్యంగా పక్కా రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు,మెరుగుపడతాయని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోపారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ప్రజా పాలనకు కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందుకు ఈజీఎస్ నిధులు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు.గ్రామంలో సీసీ రోడ్డు పనులు పూర్తయ్యే సరికి రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎర్రవెల్లి రఘుపతిరావు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, కార్యదర్శి వైనాలా పవన్, ఉపాధ్యక్షుడు అర్షం యాకయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంగల్దాస్ రమేష్, ఉప సర్పంచ్ ఎలబోయిన రఘుపతి, వార్డు సభ్యుడు జునూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గిరిజన యువత అభివృద్ధికి పోలీస్ శాఖ గ్రామోత్సవ్






- చదువు--క్రీడలతోనే భవిష్యత్ వెలుగులు
- సీఐ అశోక్ రెడ్డి పిలుపు

**అశ్వాపురం, ఏప్రిల్ 7 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలంలోని గిరిజన గ్రామమైన గుండ్ల మడుగులో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామోత్సవ్ కార్యక్రమం నిర్వహించబడింది. గిరిజన ఆదివాసీ యువతలో విద్యా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, అలాగే క్రీడల ద్వారా వారి భవిష్యత్తును మెరుగుపరచాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన యువత చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్రీడలను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని సూచించారు. సమాజంలో మంచి స్థానాన్ని సంపాదించుకోవడానికి విద్యే ప్రధాన సాధనమని, ప్రతి యువకుడు తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గుత్తికోయ గిరిజన సమాజానికి చెందిన చదువులో ముందంజలో ఉన్న విజయవంతమైన వ్యక్తులను ఆహ్వానించి, యువతకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా విద్యపై ఆసక్తి పెంపొందించడమే కాకుండా, జీవితంలో ఎదగడానికి సరైన మార్గాలను సూచించారు. అలాగే మావోయిస్టు తీవ్రవాద ప్రభావం నుంచి దూరంగా ఉండాలని, శాంతి, అభివృద్ధి మార్గాన్ని ఎంచుకోవాలని పోలీస్ అధికారులు యువతకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎస్సై రాజేష్, పోలీస్ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఉపేందర్ రెడ్డి



**ఎల్ బినగర్, ఏప్రిల్ 7 (నినాదం):**అభివృద్ధి పనుల్లో అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ రోడ్ నెంబర్ 3లో సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ లు ఇంజనీర్ కార్తీక్, ప్రశాంతి, కాలనీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, సుబ్బారావు, రాజు, మధుసూదన్, మహిపాల్ రెడ్డి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ ఆంజనేయ స్వామి సేవలో ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజుల రామారం డివిజన్ ప్రకాశం పంతులు నగర్ లోని సంజీవాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మండలి పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, బిజెపి రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్, మాజీ డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ముఖ్య ఆతిధిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, పి.శ్రీనివాస్ రెడ్డి, దినేష్, భీమేశ్వర్ రావు, వెంకట్ రెడ్డి, చంద్రకాంత్, బాబా, సతీష్, విష్ణు వర్ధన్ రెడ్డి, రాజా బాబు, తుకారం, ప్రభు, విజయ్, నాయుడు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరకత లక్ష్మీ గణపతి వార్షికోత్సవాలు ముగింపు



**అల్వాల్, ఏప్రిల్ 7 (నినాదం):** కామాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలసనమరకత శ్రీ లక్ష్మీ గణపతి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక మరకత శ్రీ లక్ష్మీ గణపతి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటితో ముగిశాయి .సుప్రభాత సేవ విశేష అభిషేకము, తర్పణ హోమాలు, భక్తులచే మహా లింగార్చన ,సాయంత్రం శాంతి కళ్యాణం తో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శర్మ తెలిపారు. బ్రహ్మోత్సవ హోమాలలో పాల్గొన్న భక్తులకు మరకత గణపతి లాకెట్టు ,సిల్వర్ డాలర్, మహా ప్రసాదం ఇవ్వడం జరిగింది అని, హోమాలలో పాల్గొన్న భక్తులకు శుభాభివందనాలు తెలిపారు.

## పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య శిబిరం



**అల్వాల్, ఏప్రిల్ 7 (నినాదం):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజ్గిరి జోన్ అల్వాల్ సర్కిల్ 2 లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 దినముల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పై అధికారుల ఆదేశానుసారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆల్వాల్ లో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్ద ఎత్తున కార్మికులు మున్సిపల్ కార్మికులకు బిపి మరియు షుగరు వంటి రుగ్మతలకు పరీక్షలు నిర్వహించారు. అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు, ఎస్ఎస్ ప్రభాకర్, ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శైలజ, పాల్గొన్నారు

## ముదిరాజ్‌లకు సామాజిక న్యాయం కోసం పోరాటం




- విద్య, ఉద్యోగాల్లో అవకాశాల కోసం బీసీ-ఏలోకి మార్చాలి
- బీసీ-డి నుండి బీసీ-ఏకు ముదిరాజ్‌ల మార్పు కోరుతూ బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత

**అల్వాల్, ఏప్రిల్ 7 (నినాదం):** తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొప్పరి శంకర్, సంఘం ఉపాధ్యక్షులు అందె బాబన్న ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను కలిసి తమ వర్గానికి న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం బీసీ-డి (దీజ-ఐ-19) కేటగిరీలో ఉన్న ముదిరాజ్ వర్గాన్ని బీసీ-ఏ కేటగిరీలోకి మార్చాలని వారు కోరారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, ముదిరాజ్ సమాజం సామాజిక, ఆర్థిక పరంగా వెనుకబడిన వర్గమని, ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ-డీ కేటగిరీ ద్వారా సరైన అవకాశాలు అందడం లేదని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మరింత అవకాశాలు పొందాలంటే బీసీ-ఏ కేటగిరీలో చేర్చడం అత్యవసరమని వారు అభిప్రాయపడ్డారు. ముదిరాజ్ వర్గానికి చెందిన అనేక మంది యువకులు ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆసక్తి ఉన్నప్పటికీ, తగిన రిజర్వేషన్లు లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని సంఘ నాయకులు పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో కూడా బీసీ-ఏ కేటగిరీకి లభించే ప్రయోజనాలు బిసి డి కి లేకపోవడం వల్ల తమ వర్గం యువత తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ముదిరాజ్ సమాజం ఇప్పటికీ పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలతో పోరాడుతోందని వెల్లడించారు. ఇప్పటికే తమ వర్గానికి అన్యాయం జరిగిందని," రేవంత్ రెడ్డి కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో చెప్పినట్టుగా తమను బిసిడి నుంచి బీసీఏ లో మార్చాలని విజ్ఞప్తి చేశారు.మా వృత్తిపరంగా మాకు తగిన రిజర్వేషన్లు కలిపేయాలని లేదంటే సపరేట్ రిజర్వేషన్స్ కోటాని కేటాయించాలని బీసీ కమిషన్ చైర్మన్ కి విజ్ఞప్తి చేశారు .ప్రభుత్వం ఈ వాస్తవాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని, తమ సామాజిక న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు విజ్ఞప్తి చేశారుఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు ఉప్పరి నారాయణ , మొరే రోహిత్ , గొడుగు శ్రీనివాస్, డాక్టర్ రెడ్డబోయిన వినోద్ , భీమా లక్ష్మణ్, రావుల రాజశేఖర్, ఆగం , ఇట్లు మోహన్ రాజు, పి వెంకటేష్ , పుట్టి రాజు , మాల కనకయ్య , నిజ్జని రమేష్, సుభాషిని, దీపిక , నూతి చలపతి, చింతల్ శ్రీలత, పిట్టల నగేష్ , ఆంజనేయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, ఏప్రిల్ 7 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలోనిమచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటిక జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మున్సిపల్ అధికారులు డిసి భోగేశ్వర్లు, డి ఈప్రశాంతి ,ఏఈ రవళి .మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికను అన్ని వసతులు హంగులతో తీర్చిదిద్దాలని, స్నానపు గదులను వేరువేరుగా నిర్మించాలని, నాణ్యతలో లోపం లేకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుమ్మడిఆనంద్ రెడ్డి ,ఆకుల నర్సింగ్ రావు ,పుట్నాల కృష్ణ, రామచంద్ర రెడ్డి, సత్యనారాయణ, శివకుమార్ ,రమేష్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి ,లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, కొండల్ రెడ్డి, దేవేందర్, బబ్లు ,వెంకటేష్,ఆనంద్ పాల్గొన్నారు.

## బిజెపి కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం



**అల్వాల్, ఏప్రిల్ 7 (నినాదం):** తెలంగాణ భారతీయ జనతా పార్టీలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి పెద్ద పీట వేసినందుకు అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు వారికి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్య రెడ్డి, పరాంకుశం మాధవ్, శ్రీనివాస్ వర్మ, రమణారెడ్డి, ఆర్కే శ్రీనివాస్, లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమల్లికార్జునగౌడ్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, మోయి సుజాత, మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్, నరేందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, తూప్రాన్ లక్ష్మణ్, రాజిరెడ్డి, అనిల్ కుమార్, రవి, రామ్ సింగ్, నాగరాజు, పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం 8
ఏప్రిల్ 2026


## ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్లు బ్రెడ్ పంపిణీ



**పాలేరు ఏప్రిల్ 07( నినాదం):**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గల ప్రభుత్వ హాస్పిటల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి. గుగ్గిళ్ల దివ్యమూర్తి హాజర య్యారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ముందు ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనులైనా చేసుకోగలుగుతారని తెలియజేశారు. అభిమానుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 3 వేదికల మీద పండ్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల జాతీయ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు,రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోలె వెంకటేశ్వర్లు, అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, రాయ బారపు గురవయ్య, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి
## బహిరంగ సభను జయప్రదం చేయండి
### నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్




**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం):**
బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించిందని హుజురాబాద్ నియోజకవర్గం బిఎస్పి ఇన్చార్జ్ అంబల ప్రభాకర్ తెలిపారు.అందులో భాగంగా అదిలాబాద్ జోన్ (వన్) పరిధిలో అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జహీరాబాద్ పార్లమెంటరీ స్థాయిలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని మహాత్మ జ్యోతి రావు పూలే (సర్కస్ గ్రౌండ్) మైదానంలో ఈనెల 14న సాయంత్రం బి.ఎస్.పి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు.మంగళ వారం జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్లు స్థానిక బిఎస్పీ నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇన్చార్జ్ దొడ్డే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, బీఎస్పీ ఎమ్మెల్యే ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వేల్పుల మల్లేష్, జమ్మికుంట మండల అధ్యక్షులు దాసరపు మహేందర్, బీసీ సంఘాల సమన్వయ కమిటి హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల మల్లయ్య యాదవ్,సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ మంద జగన్, గంగారపు ప్రశాంత్, అంబాల అంజి, గంగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు రాకముందే జాగ్రత్తలు అవసరం
### -జీవనశైలిలో మార్పులతో ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం):**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు ముందస్తు జాగ్రత్తల ప్రాధాన్యతను వివరించారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో మేలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.షుగర్, రక్తపోటు, గుండె, కిడ్నీ సమస్యలు వచ్చినప్పుడు సామాజిక మాధ్యమాలపై ఆధారపడి స్వయంగా మందులు వాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. సరైన పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాతో చికిత్స పొందాలని చెప్పారు.మద్యం సేవనం, పొగత్రాగడం, మత్తు పదార్థాల వినియోగం, జంక్ ఫుడ్ అలవాట్లు మానుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, తగిన నిద్రతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అవసరాన్ని బట్టి టీకాలు కూడా తీసుకోవాలని సూచించారు.ఇటీవలి పరీక్షల్లో ఎక్కువ మందికి కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నట్లు గుర్తించామని, చికిత్సను నిర్లక్ష్యం చేయడం ప్రాణాపాయానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో మనుషుల ఆయుష్షు గణనీయంగా పెరిగిందని తెలిపారు.సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకుంటేనే మంచి భవిష్యత్తు సాధ్యమని వైద్యులు స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, క్రిటికల్‌కేర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా పై ప్రజలు అపోహలు నమ్మద్దు
### -అసత్య ప్రచారాలతో ప్రజల్లో భయం కలిగించొద్దు
### -ప్రతిపక్ష నేతలపై మండిపాటు
### -డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం ):**
కరీంనగర్ నగర ప్రజలకు రోజు విడిచి రోజు త్రాగునీరు అందించే లక్ష్యంతో పాలకవర్గం సమర్థవంతంగా పని చేస్తున్నట్లు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. త్రాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని చేసిన విమర్శలను ఆయన ఖండించారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నగర వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం ప్రతి రెండు రోజులకు ఒకసారి 45 నిమిషాల నుంచి గంట పాటు నీటిని సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.
ఇరిగేషన్ శాఖ నిర్ణయాల వల్ల లోయర్ మానేరు డ్యాం నుంచి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతోందని, దీనివల్ల కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉందన్నారు. మిడ్ మానేరు లేదా ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి లోయర్ మానేరు డ్యాం నీటి మట్టాన్ని నిలబెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో విధించిన 10 టీఎంసీల నిల్వ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.నగరంలో ఎక్కడా రెండు మూడు రోజులకోసారి నీటి సరఫరా జరగడం లేదని, అసత్య ప్రచారాలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం తగదని అన్నారు. త్రాగునీటి అంశాన్ని రాజకీయాలకు వేదికగా మార్చడం సరికాదని హెచ్చరించారు.సమ్మర్ కార్యాచరణ ప్రణాళికతో నీటి సరఫరాను కొనసాగిస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే మానేరు డ్యాం వద్ద ఆందోళన చేపట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలకవర్గం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# పారమిత పాఠశాలలో సృజనాత్మకతకు ఘన సత్కారం

### -ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసన అవార్డుల ప్రధానోత్సవం వైభవంగా నిర్వహణ




**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం):**
అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో 2025,26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసన (పి.బి.ఎల్) అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.పిబిఎల్ అనేది సంవత్సరం పొడవునా కొనసాగే, విద్యార్థి కేంద్రిత, పరిశోధన ఆధారిత సమగ్ర పాఠ్య విధానం. ఇది విద్యార్థుల్లో అర్థవంతమైన అభ్యాసనాన్ని పెంపొందిస్తూ సృజనాత్మకతను వెలికితీసే ముఖ్యమైన విధానంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా నిర్వహించిన తుది ప్రదర్శనలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు 200 మంది విద్యార్థులు పాల్గొని, 80 సృజనాత్మక బృందాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. పరిశోధన, సామాజిక అంశాల అనుసంధానం, సమాచార సేకరణ వంటి విభాగాల్లో విద్యార్థుల ప్రతిభ ప్రతిఫలించింది. ప్రముఖ విద్యాసంస్థల ప్రొఫెసర్ల బృందం ప్రాజెక్టులను మూల్యాంకనం చేసి, ప్రతీ తరగతి నుంచి ఉత్తమ మూడు ప్రాజెక్టులను ఎంపిక చేసింది. మొత్తం 12 ప్రాజెక్టులకు చెందిన 60 మంది విద్యార్థులు అవార్డులకు ఎంపికయ్యారు.విజేతలకు డాక్టర్ ఇ. ప్రసాద్ రావు అవార్డులు, ధృవపత్రాలు అందజేశారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు సమకాలీన సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకుంటారని ఆయన తెలిపారు. గత దశాబ్దంలో ఈ కార్యక్రమం ద్వారా 30 వేలకుపైగా విద్యార్థులు, 500 మందికిపైగా ఉపాధ్యాయులు లాభపడినట్లు పి.బి.ఎల్ విభాగాధిపతి లలిత్ మోహన్ సాహు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్‌లో ఉద్యోగానికి ఆల్ఫోర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

### -కఠిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ చాటిన జి. శ్రీ వైష్ణవి
### -కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం):**
ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని కుమారి జి. శ్రీ వైష్ణవి ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగానికి ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి తెలిపారు.టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియామక ప్రక్రియకు సంబంధించిన ప్రకటన జనవరి 28న వెలువడగా, మొదటి దశ రాత పరీక్ష మార్చి 23న హైదరాబాద్‌లో జరిగింది. అనంతరం సాంకేతిక దశ పరీక్ష మార్చి 24న నిర్వహించారు. మొత్తం 750 మంది అభ్యర్థుల్లో 16 మంది మాత్రమే ఎంపికై, చివరికి 7 మంది తుది జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆ ఎంపికైన వారిలో శ్రీ వైష్ణవి ఒకరుగా నిలవడం విశేషమని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సామర్థ్య పరీక్షలు, సాంకేతిక శిక్షణ, మాక్ ఇంటర్వ్యూలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్‌తో పాటు టాస్క్ ప్రాంతీయ సమన్వయకర్త జి. గంగ ప్రసాద్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, శిక్షణ, నియామక అధికారి, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ విజయాన్ని సాధించిన వైష్ణవికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ముందస్తు పన్ను చెల్లింపులకు 5 శాతం రాయితీ వినియోగించుకోండి

### -ప్రత్యేక కౌంటర్ల తనిఖీ ప్రజలకు సౌకర్యాలు, అవగాహనపై అధికారులకు ఆదేశాలు
### -మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం):** నగరపాలక సంస్థ 2026,2027 ఆర్థిక సంవత్సరానికి అందిస్తున్న 5 శాతం ముందస్తు రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పౌర సేవా కేంద్రం మరియు అదనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పన్ను చెల్లింపు కౌంటర్లను పరిశీలించారు.పన్నులు చెల్లించడానికి వచ్చిన పౌరులతో మాట్లాడి, అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని సమస్యలను విచారించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలోని అన్ని విభాగాల్లో 5 శాతం ముందస్తు రాయితీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. రద్దీని బట్టి మరిన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి, ప్రజలు వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలన్నారు.కౌంటర్ల వద్ద విధులు నిర్వహించే వార్డు అధికారులను మారుస్తూ నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలని సూచించారు. కార్యాలయానికి రాలేని వారికి వార్డు అధికారులు అందుబాటులో ఉండాలని, ఆన్‌లైన్ చెల్లింపు విధానాన్ని సులభతరం చేసి సాంకేతిక సమస్యలు నివారించాలని తెలిపారు.ఇంటింటికీ వెళ్లి పన్ను రాయితీపై అవగాహన కల్పించి వసూళ్లను పెంచాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా వృద్ధులు, మహిళలకు త్రాగునీరు, చల్లని వాతావరణం, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ 30లోపు పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని పౌరులను కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సైక్లింగ్ ర్యాలీ



కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం):
ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైక్లింగ్ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, విఎన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి , జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకుంటూ జీవనశైలిలో మార్పులు చేసుకుంటున్నారని తెలిపారు. సైక్లింగ్ ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో సైక్లింగ్‌కు ఉన్న ప్రాధాన్యతను ఉదాహరణగా తీసుకొని, ప్రతి ఒక్కరూ దీన్ని రోజువారీ అలవాటుగా చేసుకోవాలని సూచించారు.కరీంనగర్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమై బస్టాండ్, తెలంగాణ చౌక్, ఆర్ అండ్ బి చౌరస్తా, కోర్టు చౌరస్తా మార్గంగా రెనీ ఆసుపత్రి వరకు కొనసాగింది. సుమారు 150 మంది సైక్లిస్టులు ఇందులో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వారికి త్వరలో ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెనీ ఆసుపత్రుల సమూహం చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, సైక్లింగ్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ బి.సంజీవ్ , ట్రాఫిక్ ఎస్ఐ హనుమంతు సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్య సేవలతో ప్రజల విశ్వాసం పెంపొందించాలి

### హుస్సేన్‌పురా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం)**
కరీంనగర్ హుస్సేన్‌పురాలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలిస్తూ, రోజువారీ రోగుల సంఖ్య, ఔషధాల లభ్యత, ప్రయోగశాల పరీక్షల నిర్వహణ, గర్భిణీ స్త్రీల వైద్య పరీక్షలపై సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు. సేవలు పొందుతున్న ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను కూడా సేకరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల గౌరవాన్ని పెంచే విధంగా సిబ్బంది నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు వైద్యులను దేవుళ్లుగా భావిస్తారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలు ఉండాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు సమానంగా ప్రభుత్వ వైద్యసేవలను మెరుగుపరచి ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న ఆధునిక సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సిబ్బంది ఓర్పుతో సేవలందించి మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చుంచురా నియోజకవర్గ కాంగ్రెస్ పరిశీలకుడిగా సిరాజ్ హుస్సేన్



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం ):**
పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చుంచురా నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడిగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్‌ను నియమించారు. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.పరిశీలకులు తక్షణమే నియోజకవర్గానికి వెళ్లి స్థానిక నాయకులతో సమన్వయం సాధించి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. చుంచురా నియోజక వర్గంలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుం టూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ జెండాను ఆ నియోజకవర్గంలో ఎగరవేయడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ అవకాశం కల్పించిన పార్టీ ఉన్నత నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, సీనియర్ నాయకులకు సిరాజ్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జీవీఆర్ 53వ జన్మదిన వేడుకలు
### -మానకొండూరులో పార్టీ నాయకులు, అభిమానుల సందడి




**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం):**
మానకొండూరులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ 53వ జన్మదిన వేడుకలు మంగళవారం ఉత్సాహభరితంగా జరిగాయి. పార్టీ కార్యాలయం, ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఉదయం నుంచే జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు గజమాలతో సత్కరించారు. శాలువాలు కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేయడంతో వేడుకలు మరింత ఉత్సాహంగా మారాయి.ఈ సందర్భంగా జీవీఆర్ తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సిద్ధం వేణు, మాజీ జెడ్పీటీసీ శేఖర్ గౌడ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి, గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**హుజురాబాద్, ఏప్రిల్ 7( నినాదం):**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చెల్పూర్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రాఆకే) నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు విస్తృత అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పలు సందేశాలను అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి మనిషికి అత్యంత విలువైన సంపద అని, ఆరోగ్యంగా ఉంటేనే వ్యక్తి తన కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడగలడని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రమైన పరిసరాలు, సమతుల ఆహారం, సమయానికి వైద్య పరీక్షలు వంటి అంశాలపై ప్రజలు శ్రద్ధ వహించాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సమిష్టి సహకారంతో ఈ అవగాహన ర్యాలీ విజయవంతంగా పూర్తయింది.గ్రామంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఒక మంచి ముందడుగుగా నిలిచింది.

## ఉత్తమ వైద్య సేవలకు పురస్కారం..
### -డిప్యూటీ సీఎం చేతులమీదుగా అవార్డు



**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం):**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాదులోని రవీంద్రభారతి లో తెలంగాణ ప్రభుత్వం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రూరల్ 108 కు గాను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఈ ఎన్ టి గా రొంటాల సురేష్ కుమార్ ఉత్తమ పైలట్ గా సుంకరి అశోక్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సియం ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. వీరు అందించిన సేవలు అభినందనీయమని భవిష్యత్తులో ఇలాంటి సేవలు చేస్తూ పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టియానో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఈ ఎన్ టి పైలట్ అవార్డులను అందుకున్నారు.

## మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ



**జమ్మికుంట ఏప్రిల్ 7 (నినాదం):**
జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్‌కుమార్, మెప్మా పిడి స్వరూప రాణి, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ల ఆదేశాల మేరకు మహిళ సంఘాల సభ్యులకు ఉచిత కుట్టుమిషన్ నైపుణ్యంలో మెలుకువలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కార్తికేయ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ శరత్ కుమార్, మెప్మా ఇంచార్జ్ టి.ఎం.సి మల్లేశ్వరీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుని సంఘ సభ్యులకు ఉపాధి కల్పించే ఒక్క ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలు ఇంటి వద్ద టైలరింగ్ చేస్తూ ఉంటారని, దానిలో నైపుణ్యం పెంచేందుకు ఇది ఒక్క గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో 41మంది సభ్యులకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకురాలు సాధన, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 8 ఏప్రిల్ 2026


## ఘనంగా చందా నాగరాజు జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 7(నినాదం):** మౌలాలి డివిజన్ గాయత్రి నగర్ కు చెందిన లయన్స్ క్లబ్ మెంబర్ చందా నాగరాజు పుట్టినరోజు వేడుకలను మంగళవారం అలాయి బాలయి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గాయత్రి నగర్ లో చందా నాగరాజు పుట్టినరోజు రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు జీవితం లో మరిన్ని పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సభ్యులు సంగమేశ్వర్, శ్రీశైలం, శంకర్ గౌడ్, హరి నారాయణ, అజయ్, విజయ్ శర్మ, నరేష్, అమర్నాథ్, రమేష్, జార్జ్, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు నూరి కుటుంబాన్ని పరామర్శించిన బిసి నాయకులు



**ఆర్మూర్, మార్చి 7-( నినాదం) :** కామారెడ్డి జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ పసుపు నూరి నరేందర్ కుటుంబ సభ్యులను మంగళ వారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ ని యోజకవర్గానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత మూడు రోజులకు క్రితం కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బిసి సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ పసుపునూరి నరేందర్ తండ్రి అకాల మరణం చెందడంతో ఈ విషయం తెలుసుకుని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన నామాజీ



**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 7, (నినాదం):** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ని మంగళవారం నాడు హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లలితబాయి తమ్ముడు ప్రకాష్ లు కలిసినట్లు తెలిపారు. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు యొక్క యోగక్షేమాలు తెలుసుకున్నారు. చాలారోజుల తరువాత కలిసినందుకు చాలా ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే వారితో పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

## హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు శిక్ష

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఘణపురం మండలం చెల్పూరు గ్రామంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితునికి భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఏ నాగరాజు 5 సంవత్సరాల కఠినకారాగార శిక్షతో పాటు రూ.5,500ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళ్తే...చెల్పూరు గ్రామానికి చెందిన బమ్మ బిక్షపతి (50),బజ్జీల దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. 2022 జనవరి 07న అదే గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రాజు మద్యం సేవించి అక్కడికి వచ్చిబిక్షపతిని చాప ముక్కలు ఇవ్వమని అడిగాడు. డబ్బులు ఇవ్వాలని చెప్పడంతోఆగ్రహించిన నిందితుడు దుర్భాషలాడుతూ, చంపాలనే ఉద్దేశంతో మూకుడులోమసులుతున్న వేడి నూనెను ఫిర్యాదిదారిపై పోశాడు. దీంతో ఫిర్యాదిదారికికాళ్లపై గాయాలు కాగా, ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయాడు. అదే రోజుగణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, అప్పటి ఎస్‌హెచ్ఓ ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచిఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి. రఫీక్ వాదనలు వినిపించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్‌జి. వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులనుప్రవేశపెట్టారు. విచారణలో నిందితునిపై నేరం రుజువైనందున న్యాయమూర్తిశిక్ష విధించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసినఅధికారులను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అభినందించారు

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



**మహాముత్తారం, ఏప్రిల్ 07(నినాదం):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు ఆధ్వర్యంలో మంగళవారం మహాముత్తారం మండలంలో డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ - 2026 ఎన్నికను నిర్వహించారు. మండల కేంద్రంలోని దళిత, బిసి, ప్రజా ప్రతినిధులు వివిధ ప్రజా సంఘాల నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల ప్రముఖులు హాజరై రాబోయే ఏప్రిల్ 14న జరగనున్న భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ వేడుకల నిర్వహణ బాధ్యతల కోసం నూతన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక చేశారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మందల రాజిరెడ్డి,అధ్యక్షులు: లింగమళ్ళ దుర్గయ్య, ఉపాధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్, ముక్కెర రాజమల్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్, కార్యదర్శి పంగ సంపత్, భూక్యా భాస్కర్, ఉయ్యాల రాజ్ కుమార్, కోశాధికారి రామగిరి రాజు, కార్యవర్గ సభ్యులు అజ్మీర పూల్ సింగ్,పీక కిరణ్,రాదారపు స్వామి, తాటి బాపు, గంధం రాజు, పంగ సురేందర్, పక్కల రాజబాబు, భూతం మధుకర్, రాదారపు రాంబాపు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏప్రిల్ 14న జరిగే బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈసందర్భంగా కమిటీ సభ్యులు కోరారు.

## సీనియార్టీ ప్రాతిపదికన నియమాకాలు చేపట్టాలే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో చేపట్టబోయే జన గణన 20026లో జనాభా సర్వే చేయడానికి సూపర్వైజర్స్ ఎన్యూమరేటర్లను ఆయా మండలాలలో అధికారులు ఇష్టారాజ్యంగా నియమిస్తూ స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ సీనియర్లను ప్రక్కన పెట్టి తప్పుడు పద్ధతిలో నియమిస్తున్నారని ఈ తప్పుడు పద్ధతి కాకుండా సీనియార్టీ ప్రాతిపదికన నియమించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అశోక్ ఏ తిరుపతిలు డిమాండ్ చేశారు. జిల్లాలోని కొన్ని మండలాలలో జూనియర్లను సూపర్వైజర్లుగా నియమిస్తూ సీనియర్లను ఎన్యుమరేటర్లుగా నియమిస్తున్నారని కొంతమంది సీనియర్ల కైతే అవకాశమే ఇస్తలేరని వాపోయారు. నియామకపు లిస్టులు బయటకు వచ్చిన మండలాలలో లిస్టులో జరిగిన తప్పుడు నియామకాల గురించి అడిగిన ఉపాధ్యాయులను కొంతమంది అధికారులు బెదిరిస్తూ మా ఇష్టం మేము ఇలానే చేస్తాం అని వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. జిల్లాలోని సర్వే విధానం సరి అయిన క్రమ పద్ధతిలో జరపడానికి సీనియారిటీ ప్రాతిపదికను తీసుకొని పారదర్శకంగా సీనియర్లను సూపర్వైజర్లుగా జూనియర్లను అన్యుమరేటర్లుగా నియమించి వారి వారి ఆరోగ్య సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని నియమిస్తే బాగుంటుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం ఈ నియామకాల విషయంలో చొరవ తీసుకొని నియమించిన లిస్టులను సమీక్ష చేసి పారదర్శకంగా నియమించాలని వారు డిమాండ్ చేశారు.

## ఉప సర్పంచ్ తల్లికి మాజీ మంత్రి నివాళులు

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం)** వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రాజు మాతృమూర్తి బడకల ఈశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారికి మనోధైర్యం కల్పించారు.మాజీ మంత్రి వెంట సర్పంచ్ నేనావత్ శాంతమ్మ దేవ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ ధర్మేందర్, రమేష్ తదితరులు ఉన్నారు

# ఇచ్చిన హామీలకు విలువలేదు

### చేసిన పనిని గుర్తించే యోగ్యత లేదు

### బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం) ఇచ్చిన హామీలకు విలువలేదు.. చేసిన పనిని గుర్తించే యోగ్యత లేదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ విమర్శించారు. పెద్దమందడి మండల కేంద్రంలో మంగళవారం భారత రాష్ట్ర సమితి తరఫున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ సాగునీటి అంశంపై మా పాలనలో ముందు చూపుతో అందరి అవసరాల కోసం ఏదుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి తుది దశలో ప్రజలకు అందించే సమయంలో కొత్త ప్రభుత్వం వచ్చిందన్నారు. మా ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని పక్కనే ఉన్న గొల్లపల్లి చీర్కపల్లి ప్రతిపాదనలు చేయడం దానికి అక్కడ ఉన్న రైతులు అభ్యంతరాలు తెలుపుతూ అఖిలపక్ష పోరాట సమితి సమక్షంలో గత 99 రోజుల నుంచి నిరసన దీక్షలు చేపట్టారని చెప్పారు. కనీసం ప్రభుత్వంలో ఉన్న పాలకులు, అధికారులు కూడ పెడచెవిన పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లి బొల్లి మాటలు చెబుతూ అనుమతులు ఇచ్చామంటూ అబద్ధాలు చెబుతున్నదని చెప్పారు. గతంలో ఏదుల రిజర్వాయర్ నుండి ప్రక్కనే ఉండే పది చెరువులకు నీళ్లు స్టోరేజ్ చేసుకోవటానికి ప్రయత్నాలు కొనసాగించామే తప్ప ప్రజలను మోసం చేసి రెండున్నర సంవత్సరాల నుండి అన్ని అబద్ధాలు చెబుతూ కనీసం తన సొంత మండల కేంద్రానికి రోడ్డు వెయ్యని ఎమ్మెల్యేను ఎవరు క్షమించరని ఆరోపించారు. వనపర్తి పట్టణంలో రోడ్డు వెడల్పుకు నోచుకోని మీ అసమర్థతనానికి నిదర్శనమని ఆయన ఎద్దేవ చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో రైతులు రిజర్వాయర్ కోసం పొలాలను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న ఇక్కడ రైతులను మరల ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. గతంలో భూములు కోల్పోయిన రైతులకు మళ్లీ నష్టం చేయాలని మరో రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోవడం బాధాకరమని అన్నారు. అక్కడి రైతులు గతంలో నిర్మించిన ప్రాజెక్టు ద్వారానే పుష్కలంగా సాగునీరు, తాగునీరు ఉంటుందని, మా భవిష్యత్తు మాకు బాగుంటుందని అనుకునే సమయం లోనే రైతులను పొట్ట కొట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూనుకోవడం హేమమైన చర్య చెప్పారు.ఇది ప్రజల కోసం కాదు..పార్టీ ముఖ్య నాయకుల కోసం.. కమీషన్ల కోసం నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును నిలిపివేస్తూ ప్రజలకు సహకరించాలని వారు కోరారు. ఈ నెల 9న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గొల్లపల్లి గ్రామానికి వస్తున్నారని, పెద్ద ఎత్తున రైతులు స్వాగతం పలికి మద్దతు ఇచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షుడు పి.జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రాంతానికినీళ్లు తేవడానికి ఎందరో మాట్లాడారు తప్ప కేవలం నిరంజన్ రెడ్డి వల్లనేసాధ్యమైందని అన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలను అడగకుండానే అమలుచేసిన ఘనత కెసిఆర్ కు దక్కిందని ఆయన కొనియాడారు. ప్రస్తుతం కష్టకాలంలోఉన్న గొల్లపల్లి, చీర్కపల్లి రైతుల కోసం మేము స్వచ్ఛందంగా వారికిసంఘీభావం భావం తెలుపుట కోసం ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున తరలిరావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎక్కడ రైతులకు సమస్యలు వచ్చినపార్టీ తరఫున వారికి అండదండలుగా ఉంటూ పార్టీ పెద్దల ఆదేశాల మేరకుపనిచేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతిరెడ్డి, పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్,కుమార్ యాదవ్, నాగేంద్ర యాదవ్, జగన్మోహన్ రెడ్డి, ఎం.వెంకట్ రెడ్డి,రాములు, గ్రామ అధ్యక్షుడు సేనాపతి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

### క్రీడా శిబిరాలు, ఉచిత విద్య

## అవకాశాలు క్రీడాకారులకు ఆహ్వానం



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 07 (నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యార్థులు, యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ ఏడాది వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను (ాబఎఎవతీ ఝఎజూం) నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి కలిగిన వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుంచి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి దరఖాస్తులను ఆహ్వానించారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోపు జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని రెండో అంతస్తులో ఉన్న రూమ్ నెం. ా-25 (ఞూా కార్యాలయం)లో సమర్పించాల్సి ఉంటుంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి శిక్షకుల ఎంపిక ప్రక్రియ చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

**అనాథ, పేద విద్యార్థినులకు వరం...**

**పాలిటెక్నిక్ కోర్సుల్లో ఉచిత ప్రవేశం:**

హైదరాబాద్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను వివిధ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. పదో తరగతి ఉత్తీర్ణులైన అనాథలు, తల్లి లేదా తండ్రి లేని పాక్షిక అనాథలు, నిరుపేద (ధీూా) కుటుంబాల విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిణి వినూత్న తెలిపారు. సివిల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ ఇంజనీరింగ్‌తో పాటు సెమీ కండక్టర్ టెక్నాలజీ వంటి అత్యాధునిక కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు మే 25వ తేదీలోపు నిర్మల్ జిల్లా కేంద్రంలోని 'బాల రక్షా భవన్'లో దరఖాస్తు చేసుకోవచ్చు.


## నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- -రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
- -పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష
- -వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు



**గోదావరిఖని ఏప్రిల్ 07 (నినాదం)** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకుడు సబ్బని వెంకట్...



**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం) :** ప్రజలకు కష్టం వస్తే తాను కన్నీళ్లు కార్చే మనస్తత్వం కలిగిన నిస్వార్థ సమాజ సేవకుడు సబ్బని వెంకట్. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆయనకు సాటి ఎవరూ లేరు. లక్షల్లో జీతం తీసుకుంటూ హాయిగా ఉండాల్సిన వయసులో హుజురాబాద్ నియోజకవర్గానికి ఏదో చేయాలని మొదటి నుండి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సామాజిక సేవకుడు సబ్బని వెంకట్ ఇప్పుడు తన గళం డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా విప్పుతున్నాడు. వరంగల్ కరీంనగర్ ప్రధాన రహదారికి అనుకొని సిరసపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి తరలించాలని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి మండలంలోని పలు గ్రామాల ప్రజలతో పాటు హుజురాబాద్ పట్టణ ప్రజలను కలుపుకొని జేఏసీగా ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమాన్ని మొదలుపెట్టారు. వృత్తిరీత్యా ఎంతో బిజీగా ఉన్నప్పటికీ తన సొంత ప్రాంతమైనటువంటి హుజురాబాద్ ప్రజలకు రానున్న కష్టాన్ని నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక వైపు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతూనే ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల సంక్షేమం కోసం డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేసే సేవా కార్యక్రమాలు ఉంటాయి. హుజురాబాద్ అభివృద్ధి కోసం గతంలో ఎన్నోసార్లు తన వంతు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాడు. హుజరాబాద్ ప్రాంతంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని తప్పకుండా అది సాధించేవరకు పోరాటం చేస్తానని గతంలోని సబ్బని స్పష్టం చేశారు. కానీ అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ద్వారా ఎంతోమంది కి నష్టం జరిగే ఈ డంపింగ్ యార్డ్ హుజురాబాద్ కు రాకుండా అడ్డుకోవడానికి తాను పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు.

**ప్రచారానికి దూరం ప్రజా సంక్షేమానికి దగ్గర**

తను చేసే పని ద్వారా ప్రజలకు మంచి జరుగుతే చాలు అని పబ్లిసిటీ అవసరం లేదని నమ్మే వ్యక్తి సబ్బని వెంకట్. అలాంటి వ్యక్తి రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వందలాది మందిని ఏకతాటిపై తీసుకువచ్చి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని సామరస్యంగా ప్రభుత్వానికి తెలిసే విధంగా పక్కా కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో రాజకీయం వద్దు...

**సామాజికవేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని**

ఈ సందర్భంగా సబ్బని వెంకట్ మాట్లాడుతూ ఇది హుజురాబాద్ ప్రజల సమస్య అని దీనిని రాజకీయం చేయడం సరికాదు అని అన్నారు. రాజకీయం చేయడానికి ఇది ఎన్నికలు కావని ఒకసారి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఇక్కడి నుంచి తీసివేయడం ఎవరి వల్ల కాదనీ దానిని రాకముందే అడ్డుకోవడం మంచిదని ఆ ఉద్దేశంతోనే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు అక్కడ పరిష్కరించాలని అంతేతప్ప పబ్లిసిటీ కోసం ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని ఆయన తెలిపారు. అన్ని పార్టీలు సంఘీభావం తెలుపుతున్న మరి డంపింగ్ యార్డ్ ఇక్కడికి తీసుకు వచ్చింది ఎవరు? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందని కానీ డంపింగ్ యార్డ్ కు అనుమతులు తెచ్చింది ఎవరు ఇచ్చింది ఎవరు అనేది తెలుసుకొని దానిని రాకుండా అడ్డుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులదే అని ఆయన అన్నారు. డంపింగ్ యార్డ్ రాకుండా ఉండేందుకు తన పోరాటం ఆగదని గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రయత్నం చేస్తానని ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని రాజకీయం తనకు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం

### -ఇద్దరు వార్డెన్ల సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశం



**కొత్తగూడెం, ఏప్రిల్07(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు మరియు వివిధ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలు, విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, పరిశుభ్రత, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి లోపాలు గమనించిన చోట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటగా ఇల్లందు వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి ఎదుట ప్రైవేట్ అంబులెన్స్ నిలిపి ఉంచడం గమనించి దాని అవసరం, అనుమతులపై అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి ఆవరణలో ప్రైవేట్ కార్యకలాపాలు నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ తగిన వివరణ ఇవ్వాలని ఆర్ఎంఓను ఆదేశించారు. ఇన్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేసి కేసుల సంఖ్య, సేవల నాణ్యతపై ఆరా తీశారు. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేసులు అధికంగా నమోదవుతున్న కారణాలను అధ్యయనం చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించి విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ఆసుపత్రికి అవసరమైన అంబులెన్స్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఒక బాధితుడు అందజేసిన వినతి పత్రంపై స్పందించిన కలెక్టర్, అత్యవసర సమయంలో ప్రవేట్ అంబులెన్స్ మాట్లాడుకున్నప్పటికీ అధిక డబ్బు ఆశతో నిర్లక్ష్యం వహించడం వల్ల రోగి మరణించిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్ సేవల్లో నిర్లక్ష్యం జరిగిందని భావిస్తూ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. అత్యవసర సేవల్లో ఎటువంటి లోపాలు సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం ఇల్లందు ట్రైబల్ వెల్ఫేర్ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, వంటశాలలో సిద్ధం చేస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విభిన్న వంటకాలు అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల పోషణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి సరుకుల నాణ్యత, నిల్వ విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని భవనం మరమ్మతులు, ఫ్యాన్లు, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు, భోజన నాణ్యత, బోధనపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం సమయానికి సంబంధించి సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడం, మెనూ పాటించకపోవడం మరియు పరిశుభ్రత లోపాలు గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించబోమని స్పష్టం చేస్తూ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వార్డెన్ భరత్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఇల్లందు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్‌కు విద్యార్థులు వార్డెన్ సిబ్బంది ఎవరు లేకపోవడం గమనించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వసతి గృహ నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించడంతో సంబంధిత వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, నిర్ణీత సమయానికి భోజనం సిద్ధం కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధుల్లో లోపాలు గమనించి వార్డెన్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు సమయానికి నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం తప్పనిసరి బాధ్యత అని స్పష్టం చేశారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఇద్దరు వార్డెన్లను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశిస్తూ, విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత విషయాల్లో అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. విద్య, వైద్యం మరియు సంక్షేమ రంగాల్లో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంఓ రామ్ నివాస్, డ్యూటీ డాక్టర్ ప్రత్యూష, వస్తి గృహాలు వార్డెన్లు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.